## కెసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి



2లో...

- బిజెపి హయాంలో దేశం అభివృద్ధి
- రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సమగ్ర అభివృద్ధి చేస్తాం
- కేంద్ర ఐటి సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్


# నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 17, అక్టోబర్ 2023 | 16 పేజీలు



వివరాలు 16 లో..




## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

# రాష్ట్రం అంధకారమే



- పటేల్ పట్వారి వ్యవస్థ వచ్చి భూములు కోల్పోతారు
- ఆలోచించి ఓటు వేయండి, బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి
- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం
- ఎన్నికల అనంతరం బస్వాపురం ప్రాజెక్టును ప్రారంభించి లక్ష ఎకరాలకు నీరందిస్తాం
- భువనగిరి ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

భువనగిరి ప్రభాతవార్త : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకరమవుతుందని, ధరణి రద్దు అయి, భూములు కోల్పోతారని, పటేల్ పట్వారి వ్యవస్థ తీసుకువచ్చి పైరవీ ముఠాలచే రాజ్యమేలుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఈ నేపధ్యంలో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రజలకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయనట్లయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని, ఆ పార్టీతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని, ముఖ్యమంత్రి మరియు బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హెచ్చరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జనగాంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం భువనగిరి ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఐదున్నర గంటలకు విచ్చేసి 12 నిమిషాల పాటు ప్రసంగించారు.

2లో...

## బిఫామ్స్ తీసుకున్న

# బిఆర్ఎస్ అభ్యర్థులు



- ఎన్నికల ప్రచారం ఆరంభం
- యెగానందస్వామి ఆలయంలో పూజలు
- కొనసాగుతున్న పార్టీల్లో చేరికలు

ప్రభాతవార్త సూర్యాపేట : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులు ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా బిఫామ్స్ తీసుకున్నారు. కొద్ది రోజులుగా పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మారుస్తారని వచ్చిన వదంతులకు బిఫామ్స్ ఇవ్వడంతో తెరపడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కోదాడ, నాగార్జునసాగర్, నల్లగొండ, దేవరకొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో అసమ్మతివాదులు అభ్యర్థులను మార్చాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఎట్టకేలకు బిఫామ్స్‌ను సాధించుకొని 12 మంది బిఆర్ఎస్ అభ్యర్థులు సోమవారం ఆయా నియోజకవర్గాలకు చేరుకున్నారు. పెద్దఎత్తున పార్టీ శ్రేణులు వారికి స్వాగతం పలికారు.


వివరాలు 2 పేజీలో...




2లో...

- చివరి భూములకు అందని నీరు
- మరో వారం రోజులు నీటిని విడుదల చేయాలి - రైతులు

# సాగర్ నీరు నిలుపుదల...?

# బిఫామ్స్ తీసుకున్న బిఆర్ఎస్ అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి



భారీ ర్యాలీలు నిర్వహించారు. దీంతో అక్కడక్కడా కొంత సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అర్వపల్లి యోగానంద స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌తో కలిసి ఎన్నికల శంఖారావం పూరించారు. బారీ ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేశాం..ఆశీర్వదించండి అని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు ఎంతో ప్రయోజనం కల్గనుందన్నారు. అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలోని అంశాలన్ని ఒక్కొక్కటిగా అమలు చేయడం ఖాయమన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో గులాబి జెండా ఎగురవేయాలన్నారు. అదే విధంగా బిఫామ్‌తో కోదాడకు చేరుకున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ప్రజా ఆశీర్వాద యాత్రకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు. నకిరేకల్ నియోజకవర్గానికి చేరుకున్న చిరుమర్తి లింగయ్యకు కార్యకర్తలు ర్యాలీతో స్వాగతం పలికారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ఎన్నికల్లో ప్రచారం చేయనున్నారు. ప్రజలు సందేహపడాల్సి న అవసరం లేదని మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని ఇంటింటికి వివరించేందుకు బిఆర్ఎస్ అభ్యర్థులు సమాయత్తమవుతున్నారు. ప్రచారాలకు ఎన్నికల రథాలను సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరుగురు కాంగ్రెస్ అభ్యర్థులను అధిష్టానం నిర్ణయించడంతో ప్రచారరంగంలోకి దూకారు. ఇప్పటికే ఆరు గ్యారంటీ కార్డులను ఇంటింటికి ప్రచారం చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు మరింత ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. ఈ మేరకు గ్రామాల్లో పర్యటన ప్రారంబించారు. అసమ్మతివాదులను బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. నామినేషన్ వేసే నాటికి ఆయా పార్టీల్లో నెలకొన్న అసమ్మతివాదాన్ని నియంత్రించే దిశగా నాయకులు బుజ్జగింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇప్పటికే పార్టీల్లో చేరికలు ప్రారంభమయ్యాయి. ఒక పార్టీ నుంచి మరోక పార్టీకి చేరికలు కొనసాగుతున్నాయి. వారందిరికీ అభ్యర్థులు హామీలిస్తూ అండగా ఉంటామని పార్టీల్లో సముచితమైన ప్రాధాన్యత కల్పిస్తామని పార్టీల్లో చేర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని వేపలమాదారం, శోభనాద్రిగూడెం గ్రామాల నుంచి పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అదే విధంగా నల్లగొండ, సూర్యాపేట, కోదాడ, దేవరకొండ, తదితర నియోజకవర్గాల్లో ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి చేరికల పర్వం ఊపందుకుంది. కాంగ్రెస్,



బిఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు కావడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల హీట్‌పెరిగింది. ఎవరికి వారు వ్యూహాలు రూపొందించుకుంటూ ప్రచారంలో నిమగ్నమాయ్యరు. నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ నవంబర్ 3న ప్రారంభం కానుంది. ఈలోపు ఆయా పార్టీల్లో నెలకొన్న అసమ్మతులను బుజ్జగించి నామినేషన్లు అట్టహాసంగా దాఖలు చేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. బిజెపి మాత్రం నేటికీ అబ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది.

**మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన బీఆర్ఎస్‌కి రాజీనామా**

హుజూర్ నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి మరియు పలువురు మున్సి పల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సాగర్ నీరు నిలుపుదల...?

**గరిడేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** సాగర్ ఆయకట్టుకు సాగర్ నీటిని నిలుపుదల చేసేందుకు అధికారులకు ఆదేశాలు అందినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈమేరకు మంగళవారం సాయంత్రం వరకు సాగర్ ఆయకట్టు పరిధిలోని మేజర్లకు నీటిని నిలుపదల చేయనున్నట్లు సమాచారం. సాగర్ ఎడుమ ప్రధాన కాలువ నుంచి ఖమ్మం జిల్లాకు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ఈనెల 7వ తేదిన రైతుల కోరిక మేరకు సాగర్ నీటిని ప్రభుత్వం విడుదల చేసింది. 8వ తేది సాయంత్రం వరకు హుజుర్‌నగర నియోజకవర్గ పరిధిలోని



మేజర్ల అన్నింటికి నీరు చేరింది. అయితే ఈ ఎనిమిదిరోజుల్లో గరిడేపల్లి, నేరేడుచర్ల, హుజుర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెర్వు, చింతలపాలెం, మల్లారెడ్డిగూడెం మండలాల పరిధిలో కొన్ని మండలాల్లో 40శాతం వరకు పొలాలకు నీరందగా, గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం మేజర్ పరిధిలో 25శాతం పొలాలు కూడ తడవలేదు. నేరేడుచర్ల మండలంలోని జాన్‌పాడ్, పాలకీడు మండలాలో కూడా 25శాతం పొలాలకు నీరందలేదు. చిల్లేపల్లి -1, మేజర్ పరిధిలో సోమారం గ్రామశివారు వరకు సాగర్‌నీరు అందిందని, చిల్లేపల్లి మేజర్ -2 పరిధిలో కమలానగర్ వరకు అందాయని, మిగతా పొలాలకు నీరందలేదని రైతులు తెలిపారు. హుజుర్‌నగర్ మండలంలోని లింగగిరి మేజర్, బూరుగడ్డ మేజర్, బేతవోలు మేజర్ పరిధిలో కొంతమేరకు పొలాలకు నీరందిందని, మట్టపల్లి మేజర్ పరిధిలో సగం పొలాలకు కూడా నీరందలేదని రైతులు పేర్కొన్నారు. ఇక చింతలపాలెం, మల్లారెడ్డిగూడెం మండలాలకు అసలు సాగర్ నీరు పూర్తిస్థాయిలో చేరలేదని, గరిడేపల్లి మండలం పొనుగోడు మేజర్ పరిధిలో కొంతమేరకు పొలాలకు నీరందినప్పటికి సర్వారం మేజర్ పరిధిలో కీతవారిగూడెం గ్రామ శివారు వరకే సాగర్ నీరు పొలాలకు చేరింది. కాల్వపల్లి మేజర్ పరిధిలో రాయినిగూడెం గ్రామశివారులోని పొలాలకు మాత్రమే నీరు చేరగా ఈమేజర్ పరిధిలో చివరి భూములకు నీరందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అబ్బిరెడ్డిగూడెం మేజర్ పరిధిలో గరిడేపల్లి శివారులోని పొనుగోడు రోడ్డులో ఉన్న పంక్షన్ హాల్ సమీపం వరకు మాత్రమే సాగర్ నీరు అందడంతో కింది పొలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక చివరిభూములకు చుక్క నీరు కూడ అందలేదు. వీరంతా కరెంటు మోటర్లపై బోర్లపై ఆధారపడి ఉండటంతో పొలాలు పూర్తిస్థాయిలో తడవటం లేదని తెలిపారు. ప్రభుత్వం ఈపరిస్థితిని దృష్టిలో ఉం చుకుని మరో వారం రోజులు ఎలాగైనా సాగర్ నీరు కొనసాగిస్తే ప్రభుత్వం నీటిని విడుదల చేసినందుకు పలితం దక్కుతుందని, అధికశాతం పొలాలు బయటప డుతాయని రైతులు తెలిపారు. ఇది ఇలా ఉండగా హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సాగర్ నీటి విడుదల విషయం సిఎం కెసిఆర్‌తో మాట్లాడి మరో 5రోజుల పాటు విడుదల కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.కాని ఇంతలోనే నీటిని నిలుపదల చేసేందుకు అధికారులు సిద్ధపడుతున్నట్లు తెలియటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి మరో వారం రోజులు సాగర్ నీరు విడుదల కొన సాగేవిధంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతాంగం కోరుతుంది.

# కెసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :** తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చిందని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు వారిని ఓడించి తగిన బుద్ధి చెపుతారని బిజెపి కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఎలక్ట్రానిక్ స అండ్ ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని జివిపి ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గస్థాయి బూత్, శక్తి కేంద్ర ఇంఛార్జ్‌ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో తొమ్మదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి అన్ని రంగాల్లో కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సమగ్ర అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్‌లో గాంధీ ఫ్యామిలి తరహా మాదరిగా తెలంగాణలో కెసిఆర్ కుటంబ పాలన నడుస్తుందన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడంలో కెసిఆర్ కుటుంబం ముందుందన్నారు. కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అబద్ధాలతో, మోసపూరితంగా ఉందన్నారు. తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీలే సరిగా నెరవేర్చని కెసిఆర్ మరోసారి దొంగ హామీలతో అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మద్దతు ఇచ్చిన పార్టీ బిజెపి అని ఈ ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీని బలపరిచి రాష్ట్ర అభివృద్ధి కోసం కమలం పూవు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రా ష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బాల వెంకటేశ్వర్లు, పోరెడ్డి శ్రీలతారెడ్డి, మధుకర్, అక్కిరాజు యశ్వంత్, పత్తిపాటి విజయ్, వేముల శేఖర్‌రెడ్డి, ఇంటి రవి తదితరులు పాల్గొనా న్నరు.

# మల్లయ్య యాదవ్‌కు ఘనస్వాగతం



**కోదాడరూరల్ ప్రభాతవార్త :** నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకొని నియోజకవర్గానికి చేరుకున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు సోమవారం నియోజకవర్గ ముఖ ద్వారమైన మునగాల మండలం మాధవరం గ్రామం నుండి నియోజకవర్గ ప్రజలచే ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గంలో పలు మండలాల నుండి అభిమానులు కార్యకర్తలు నాయకులు పూలదండలు శాలువాలతో సత్కరిస్తూ స్వాగతించారు. మాధవరం నుండి వందల సంఖ్యలో బైక్లు కార్లతో కోదాడ వరకు జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణానికి నిర్వహించారు. పట్టణానికి చేరుకున్న అనంతరం బొడ్రాయి అమ్మవారి వద్ద సతీమణి ఇందిరతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలు అభిమానమే ముఖ్యమంత్రిచే రెండవసారి బీఫామ్ అందకునేలా చేసిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కోదాడ నియోజకవర్గ ప్రజల అభిమానమే ముఖ్యమంత్రిచే రెండవసారి బీఫామ్ అందుకునేలా చేసిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కోదాడ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగోన్నానన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికై కృషి చేశానన్నారు. నియోజకవర్గం ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తన గెలుపు ఖాయమైందన్నారు. మెజారిటీ ఎంతో మాత్రమే చూడాలన్నారు రెండవసారి తను ఎమ్మెల్యేగాను మూడవసారి కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిక

-దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం
-ఒకవైపు కారు ఉన్నది, మరొకవైపు బేకార్ గాళ్లు ఉన్నారు
-ఎవరికి ఓటెయ్యాలో ప్రజలు ఆలోచించాలి
-ఎమ్మెల్యే రమావత్ రవీంద్రనాయక్, ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్

*దేవరకొండ ప్రభాతవార్త:*



దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లు అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్ లో డిండి మండల జల్ తండాకు చెందిన రమావత్ లక్ష్మీపతి రాథోడ్‌తోపాటు వివిధ గ్రామాల నుంచి 500 మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమోంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేకంగా తండాలను గ్రామ పంచాయతీలు చేసి వేలాది మంది గిరిజనులకు రాజకీయ అవకాశాలు, స్వపరిపాలన అధికారం కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గిరిజనుల రిజర్వేషన్ 6 నుంచి 10 శాతం పెరిగిందని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచారని ఆయన తెలిపారు. కేసీఆర్ మరోసారి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు మరింత అభివృద్ధి చెందుతారన్న విశ్వాసం ప్రజల్లో కనిపిస్తుందని ఆయన అన్నారు. ఒకవైపు కారు ఉన్నది, మరొకవైపు బేకార్ గాళ్లు ఉన్నారు, ఏవరికి ఓటెయ్యాలో ప్రజలు ఆలోచించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతవత్ బిల్యా నాయక్, ఎంపీపీ మాధవవరం సునీత జనార్ధన్ రావు, జడ్పీటీసీ కేతవత్ బాలు నాయక్, పీఏసీఎస్ చైర్మన్లు, మాధవరం శ్రీనివాస్‌రావు, తుం నాగార్జున్ రెడ్డి, టీవీఎన్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొండేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, యసాని రాజవర్ధన్‌రెడ్డి, వేముల రాజు, రమావత్ మోహన్ కృష్ణ, అరేకంటి రాములు, మాల్‌రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, భగవంతు రావు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ చందు, కేతవత్ రవీందర్, బిచ్య నాయక్, అర్జున్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల అండాలు మృతికి నాయకుల ఘన నివాళి

*చిట్యాలరూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డీసీసీ మాజీ కార్యదర్శి బత్తుల సత్తయ్యగౌడ్ సతీమణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బత్తుల మల్లేష్‌గౌడ్ మాతృమూర్తి బత్తుల అండాలు ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పీఏసిఎస్ ఛైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ ఛైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా. చెరుకు సుధాకర్, టీపీసీసీ కార్యదర్శి దైద రవీందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జడల ఆదిమల్లయ్య,డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు,డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, దేవాలయ ఛైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్‌లు సోమవారం వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి భర్త, కుమారుడిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పలువురు పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, భీమిడి చిన్నవెంకట్‌రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, బండ కిష్టయ్య, రాచకొండ కిష్టయ్య, రత్నం నర్సింహా, మారగోని శివశంకర్‌గౌడ్, బండ గిరిజఅంజయ్య, కొయగూర నర్సింహా, శివశెట్టి గౌరయ్య, బొమ్మిడి సంజీవరెడ్డి, దుబ్బ కుమారస్వామి, బొడిగె బాలరాజు, దోర్నాల రామచంద్రం, కామాటి లింగయ్య, బొడిగె లక్ష్మయ్య, బొడిగె సైదులు, బొడిగె బక్కశెట్టి, కుంభం భాషయ్య, ఆకుల శ్రీను, బుస్సు మధుసూధన్, చెరుకుపల్లి మహేష్, బొడిగె అంజయ్య, నమ్ముల కిరణ్, నమ్ముల అనిల్ ఉన్నారు.

## ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్‌కు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

*చిట్యాలరూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీకి రాజీనామా చేసిన ఆయన సోమవారం నార్కట్ పల్లిలోని న్యూవివేరా హోటల్‌లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయన శ్రీనివాస్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వివరించి, కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు బండ కిష్టయ్య, బండ గిరిజ అంజయ్య,ఆవుల యాదయ్య, మాజీ ఏఎంసి ఛైర్మన్ కాటం వెంకటేష్,దోర్నాల రామచంద్రం, బుస్సు మధుసూధన్, ఆవుల సునీత, కాసర్ల నర్సింహా, అన్నెబోయిన రమేష్, నమ్ముల కిరణ్, నక్కెర్తి శ్రీను, గోపగోని నర్సింహా,బండ భిక్షం,జోగు రామకృష్ణ, జవాజి నర్సింహా, జిల్లా వెంకటేష్, రవి పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా పెద్దమ్మతల్లి విగ్రహా ఊరేగింపు

*చౌటుప్పల్, అక్టోబర్ 16 పభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి విగ్రహా ఊరేగింపు కార్యక్రమాన్ని సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద అర్చకులు పెద్ద సుధాకర్ శర్మచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశగాని రాములు-రాములమ్మల జ్ఞాపకార్థం వారి కుమార్తె-అల్లుడు యాదమ్మ-సత్యనారాయణలు పెద్దమ్మతల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొబ్బిళ్ల ధనేష్, గుండ్ల శంకరయ్య, బొబ్బిళ్ల శ్రీరాములు, డిఆర్.రాము, అన్నెమోని గోవిందు, పల్సం రాములు, కానుగు నర్సింహా, బుటి యాదయ , వెంకటేశం, శ్రీనివాస్, పాశం రామరాజు, శ్రీనివాస్, కృష్ణంరాజు, కాళేశ్వర్, రాజేందర్, శివశంకర్, రామచంద్రం, సురేష్, ఉత్తయ్య, రవి, నాగరాజు, మల్లేశం, కానుగు శేఖర్ తదితరులున్నారు.

## బొడ్రాయ బజార్‌లో ఘనంగా దేవినవరాత్రి ఉత్సవాలు

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:*



హాలియా మున్సిపాలిటీలోని బొడ్రాయ బజార్‌లో దేవినవరాత్రో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నవగణపతి యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు సోమవారం గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో నవగణపతి యూత్ కమిటీ సభ్యులు జిల్లబోయిన విజయ్ చంద్రమౌళి, పిల్లి వెంకట్, సురభి హరిబాబు, కాకునూరి అయ్యప్పరెడ్డి, కరెండ్ల నర్సింహా, బాలకృష్ణ, శంకర్, విజయ్, మధు, జయకృష్ణ, వెంకట్, శంకర్, శంకర్‌చారి, వినోద్, ప్రకాష్, పెంచలయ్య, సాయిదీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి ఓకేషనల్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:*



హాలియాలోని త్రివేణి జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు మాట్లాడుతూ బతుకమ్మ అనేది తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని ప్రతి ఒక్కరూ తెలంగాణ సంస్కృతిని తెలుసుకొని పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మల చుట్టు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివకుమార్, మెండే అనిల్‌కుమార్, రామాంజనేయులు, బత్తుల ప్రసాద్, అశోక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్టాపన వేడుకలు

*చౌటుప్పల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో శ్రీశ్రీశ్రీ పిరంగిపురం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో భాగంగా మూడో రోజు సోమవారం గణపతిపూజా, గర్త న్యాస బీజన్యాస దాతున్యాస, రత్యాన్యాసము, శ్రీశ్రీశ్రీ సిరంగిపురం ముత్యాలమ్మ తల్లి యంత్ర ప్రతిష్టా మహాపూర్ణాహుతి బుగ్ బాలలు అమ్మవారి నిజ స్వరూప దర్శనమం, కుంభ దర్శనం, నేత్ర న్యాసం బుగ్ బాలలు, అమ్మవారి నిజ స్వరూప దర్శనము, కుంభం దర్శనం తదితర ధార్మిక కార్యక్రమాలను వేద పండితులు అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో కౌన్సిలర్ బండమీది మల్లేశం, మాజీ సర్పంచు ఎ ర్రగోని నర్సింహా, దివీస్ జిఎం పెండ్యాల సుధాకర్, శివప్రసాద్, రామనగోని శంకరయ్య, ఊదరి నర్సింహా, ఎర్రగోని లింగస్వామి, సత్తయ్య, మల్లేశం, నరేష్, శంకర్, దివీస్ ఉద్యోగులు తదితరులున్నారు.

# వేలాది వాహనాలతో జాతీయ రహదారిపై భారీ స్వాగత ర్యాలీ

## హోరెత్తిన బొల్లం మల్లయ్య ప్రజా ఆశీర్వాద ర్యాలీ

*మునగాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*

కోదాడ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీకి వేలాదిగా గులాబీ శ్రేణులు తరలివచ్చారు. కోదాడ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు బొల్లం మల్యయ్యాయాదవ్‌కి మరోసారి సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించి, బీఫామ్ అందుకొని మొదటిసారిగా నియోజకవర్గానికి వచ్చిన బొల్లం మల్లయ్యయాదవ్‌కు గులాభీ శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మునగాల మండలం మాదారం గ్రామం నుండి కోదాడ వరకు వేల బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో చేసి చూపామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కేసీఆర్ మెనిఫిస్టో చేసి ప్రతి పక్షాలు చతికిల పడ్డాయన్నారు. దేశంలో ఈ రాజకీయ పార్టీ ఇటువంటి ప్రజా సంక్షేమ మేనిఫెస్టో ప్రకటించలేదన్నారు. మీరు అభిమానించే కేసీఆర్ రెండోసారి బీఫామ్ ఇచ్చి ఆశీర్వదించారని బారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా పంపించాలన్నారు. ఇదే అబిమానం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీపై ఉందని, ముచ్చటగా



మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు, నాయకులు, శ్రేయోభిలాషులు, మల్లన్న యువసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడువాయిలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

*మునగాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు మునగాల మండల వైస్ ఎంపీపీ కోలిశెట్టి బుచ్చి పాపయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిట్యాల లింగయ్య, లొడంగి సాయి, దాసరి హుస్సేన్, కుంబం అనిల్, కుంబం నాగరాజు, కుంబం బోడయ్య, కుంబం సందీప్, నాగయ్య, కుంబం లింగయ్య, కుంబం ఉపేందర్, కుంబం మల్లయ్య, కుంబం వీరబాబు చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు జిల్లపల్లి వెంకటేశ్వర్లు, దేవారం సుదీర్‌రెడ్డి, కారింగుల వెంకన్న, ఆరవ వార్డు



మెంబర్ జిల్లేపల్లి బాలకృష్ణ, కారింగుల వీరయ్య, లోడంగి సాయికుమార్, కుంబం వీరబాబు, ముందల రామదళ్లు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ప్రముఖ్య వైద్యురాలు డాక్టర్ ప్రమీల హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ..కళాశాల విద్యార్థులు చదువుతోపాటు సాంప్రదాయక పండుగల నిర్వహణలో పాల్గొనడంలో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. గాంధీ అకాడమిక్ అడ్వైజర్స్ నాగార్జున రావు పోతుగంటి నాగేశ్వరరావు మహిళా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

*అనంతగిరి, ప్రభాతవార్త :*



మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అనేక అంశాలను సర్వసభ్య సమావేశంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ .. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిశీలించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీవో ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గాయత్రి దేవీగా అమ్మవారు

*అనంతగిరి, ప్రభాతవార్త :*



మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గాయత్రి దేవి అలంకారంతో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారి వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఆటపాటలతో అలరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## క్షతగాత్రుని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన వేముల వీరేశం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు గాయపడి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి యాదయ్యను మాజి శాసన సభ్యులు ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



## గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం

*నడిగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

మండలంలో దేవినవరాత్రుల వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. రెండవ రోజైన సోమవారం అమ్మవారు గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో భక్తులు ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ప్రజా ఆశీర్వాద ర్యాలీ

*నడిగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బిఫాం తీసుకొని హైద్రాబాద్ నుంచి వస్తున్న నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రజా ఆశీర్వాద ర్యాలీని సోమవారం నిర్వహించారు. అనంతరం మునగాల వద్ద జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నడిగూడెం ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ కోదాడలో తిరిగి గులాబి జెండా ఎగురాలన్నారు. మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకట నర్సయ్య, రాజేష్, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పుట్ట రమేష్, వీరస్వామి, చంద్రయ్య, వెంకట్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న,చిన్న కారు రైతులకు రుణాలు అందించాలి

*చిలుకూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త ;*



సన్న, చిన్న కారు రైతులకు చేతివృత్తి దారులకు మరియు గొర్రెల పెంపకం చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి పి,ఎ,,సీ,యన్ బా ్యంక్‌లో రుణాలు అందించాలని కోరుతూ సోమవారం రైతు సంఘం ఆద్వర్యంలో తాహశీలా ్ధర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శిదోడ్డా వెంకటయ్య మాట్లాడుతూ బ్యాంకింగ్ రెగ్యులేషన్(సవరణ) చట్టం 2020 లోనిఇ సెక్షన్ 12(1)ను, బహుళ రాష్ట్ర సహకకార సంఘాల (సవరణ) చట్టం 2023లోని సెక్షన్ 26ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో బాలేబొయిన రవి, కందుకూరి సైదులు, యరగాని నాగయ్య, మహబుబ్‌అలి, కట్టెకోల నారాయణ,కాసాని లక్షీ, కాశయ్య తదితరులునన్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

*బీబీనగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామానికి చెందిన 30 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కుంభం సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలను వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలన్నారు.

## టిడిపి మండల అధ్యక్షునిగా ఎండి.హన్నుబాయి

*చౌటుప్పల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



టిటిడిపి మండల కమిటీ అధ్యక్షునిగా ఎండి.హన్నుబాయి మరోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయకులు బడుగు లక్ష్మయ్య చేత నియామక పత్రాన్ని సోమవారం హన్నుబాయి అందుకున్నారు. ఉపాధ్యక్షులుగా మారగోని అశోక్, నల్ల పర్వతాలు యాదవ్, ఎల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు నర్సింహా, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా గంగాపురం వెంకటేశం, తడక కోటేశ్వర్, కార్యదర్శులుగా సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, తిగుళ్ల అయిలయ్య, చీకూరి నర్సింహా, అధికార ప్రతినిధిగా పాశం రఘుపతి, కోశాధికారిగా నూనె వెంకటేశంలు ఎన్నికయ్యారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

*కొండమల్లేపల్లి 16 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఎన్నికల నిబంధనలలో భాగంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని మంజుల అనే మహిళ మరియు చెన్నారం గేటు వద్ద రమావత్ భాస్కర్ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా స్థానిక పోలీసులు తనిఖీలు చేసి సుమారు రూ.12000 విలువ గల మద్యాన్ని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ తనిఖీలలో ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ జగన్ నాయక్, హోంగార్డు శేఖర్ తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్సీ కవిత జగిత్యాలకు రాక

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నా బతుకమ్మ సంబరాలలో భారతన జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పాల్గొననున్నారు. జయినింగ్స్, కార్యకర్తలతో సమావేశం, పట్టణంలో కొన్ని కార్యక్రమాలలో పాల్గొన నున్నారు. ఈ బతుకమ్మ సంబరాలు జగిత్యాల పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో గల వివేకానంద మిని స్టేడియంలో సాయంత్రం 5 గంటలు నిర్వహించనున్నారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి : ఎమ్మెల్యే చిరుమర్తి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వివిధపార్టీల నాయకులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.సోమవారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన పలువురు యువకులు, నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. ఈసందర్బంగా పార్టీలో చేరిన వారికి చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇస్తున్న ఆరు బూటకపు వాగ్దానాలను ఆపార్టీ వారే నమ్మలేక బీఆర్ఎస్ లో చేరుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం చేయ డమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ సీనియర్ నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, సుంకరి యాదగిరి, మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం, ఉపసర్పంచ్ మహంకాళి మచ్చేందర్, దేవస్థాన చైర్మన్ బొంతల రామకృష్ణారెడ్డి, చింతకింది వెంకటేష్, తుమ్మల నాగరాజు రెడ్డి, జినుకల ప్రభాకర్, మహ్మద్ వాజీద్, బైకాని నాగరాజు, కూరాకుల విజయ్, నమ్ముల అనిల్ పాల్గొన్నారు.

## జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*గుర్రంపోడ్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*



మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో సోమవారం గుర్రంపోడ్ మండలం మొసంగి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి జానారెడ్డి, జైవీర్‌రెడ్డిలు కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కమతం జగదీశ్వర్‌రెడ్డి , కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, నామాల సురేష్,సాయి, రాకేష్, ఆడెపు మధు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండల బిఎస్‌పి పార్టీ అధ్యక్షులుగా జోగు శేఖర్

*చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:*



చిట్యాల మండల బిఎస్‌పి పార్టీ అధ్యక్షులుగా తాళ్ళ వెల్లంల గ్రామానికి చెందిన జోగు శేఖర్‌ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు జోగు శేఖర్ మాట్లాడుతూ మండల నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శినికి నియోజక వర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఎంపి కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

### మాజీ జడ్పీటిసి మాదతో సహా పలువురి సర్పంచుల చేరిక

*కట్టంగూర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



కట్టంగూర్ మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో భువన గిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈసందర్బంగా పార్టీలో చేరిన వారిలో ఈదులూరు సర్పంచి అయితగోని నారాయణ, ముత్యాలమ్మగూడెం సర్పంచి సుంకరబోయిన వెంకన్న, మునుకుంట్ల సర్పంచి గడుసు అనితాసుధీర్‌రెడ్డి, అయిటిపాముల సర్పంచి బెజవాడ సరోజనసైదులు,ఇస్మాయిల్‌పల్లి సర్పంచి పులిగిల్ల అంజయ్యతోపాటు బొల్లేపల్లి సర్పంచి రేణుక, చెర్వుఅన్నారం ఎంపిటిసి ఎర్ల పద్మాపెద్దరాములుతోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

## ఆర్మీ రాజుకు మరో అరుదైన గౌరవం

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి పెరుక రాజుకు అరుదైన అవకాశం దక్కింది. భారత సైన్యంలో సైనికుడిగా చేరి అంచెలంచెలుగా ఎదగిరి ప్రస్తుతం ఆర్మీ అధికారి హోదాలో విధులు నిర్వహిస్తున్న మైగిష్ట్ రూపశిల్పి, ప్రముఖ కవి, రచయిత, అనువాదకుడుగా రాణిస్తున్నారు. రాజు తన ప్రతిభ జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రావీణ్యత, పట్టుదల, నైపుణ్యం దానికి తోడు సేవా చతురత, అంకిత భావాన్ని గుర్తించిన భార రాష్ట్రపతి 1 ఏప్రిల్ 2019న ప్రెసిడెంట్ గెజిట్‌ను ప్రదానం చేశారు. ప్రస్తుతం పంజాబ్‌లో అధికారి హోదాలో విధులు నిర్వహిస్తున్న నవ భాషల అక్షర రక్షకుడు రాజు అనుభవం, క్రమశిక్షణ మరో తార అతని వరించింది. సోమవారం పంజాబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథులు, సీనియర్ అధికారులు రాజుకు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్మీ అధికారులు, జవానులు, మాజీ సైనికులు మైగిష్ట్ సంస్థ సభ్యులు రాజును అభినందించారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

*వేములవాడ, ప్రభాతవార్త.*

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆల



యంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తల నీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జన సైనికుడై వస్తున్నా

**అపోహలు నమ్మకండి**
**అనేక అవమానాలు ఎదుర్కోన్నా**
**ఆత్మగౌరవాన్ని మించింది లేదు**
**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్**



*నల్లగొండ, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పార్టీకి దూరమైన పిల్లి రామరాజు యాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తుపై నల్లగొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్నట్లు పిల్లి రామరాజు యాదవ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017లో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుంచి పార్టీ ఏ పిలుపునిచ్చిన అందుకోని నాకు కర్తవ్యాన్ని నిర్వర్తించానని అన్నారు. 20 ఏళ్ల కాంగ్రెస్ కంచుకోటైన నల్లగొండ నియోజకవర్గంలో బద్దలుకొట్టి టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశామని గుర్తు చేశారు. భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత కష్టకాలంలో తనకు అండగా ఉన్న వారందరిని మర్చిపోయి అధికార దాహంతో నాలాంటి ఎంతో మందిని దూరం చేసుకున్నాడని అన్నారు. ఎన్నో కష్టాలు, ఎన్నో ఇబ్బందులు సృష్టించిన ఎదురైన కూడా భరించి పార్టీ కోసం నిలబడాలనుకున్నామన్నారు. కానీ ఆత్మగౌరవం మీదనే దెబ్బకొట్టి, అవమానాలు, ఇబ్బందులు సృష్టించారన్నారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరుల వేధింపులు భరించలేక వారి నుండి దూరమై ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి సంవత్సర కాలంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు దగ్గరయ్యానని అన్నారు. ప్రజలు నా సేవను, మంచితనాన్ని చూసి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నిర్ణయించారన్నారు. ప్రజా ఆశీస్సులతో నేడు నేను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తుపై పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. స్వాతంత్ర్యోద్యమ నాయకులు సుభాస్ చంద్రబోస్ ఆశయ సాధనకు కంకణబద్ధుడై ముందుకు సాగుతానన్నారు. జన సైనికుడై మీ ముందుకు వస్తున్నా అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ అగ్రవర్ణ పేదల సహకారంతో ముందుకు సాగుతానన్నారు. పథకం ప్రకారం ప్రతి గడపకు చేరుకుంటానన్నారు. డబ్బు మధంతో కోమటిరెడ్డి, భూపాల్‌రెడ్డి రాజకీయాలు ఏలాగైనా శాసించవచ్చని కళలుగంటున్నారు. ఆ కళలు కలగానే మిగిలిపోతాయన్నారు. వాళ్లకు వందల కోట్లు ఉండవచ్చు కానీ నాకు ప్రజా ఆశీస్సులు ఉన్నవి, ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. వారి ఆశీస్సులతో నల్లగొండ నియోజకవర్గంలో మార్పు తథ్యమన్న సంగతి గుర్తెరగాలని అన్నారు. ప్రజా సేవకే అంకితం అవ్వడానికి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ప్రకటించారు.




# వరిధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సహకరించాలి





**అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్**

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

వానాకాలం 2023-24 సీజన్‌కు వరి ధాన్యం కొనుగోలుకు సహకరించాలని మిల్లర్ లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 వానాకాలం దాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా సెంటర్లకు గన్ని బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు. ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర మెయిచారైజ్ వచ్చే వరకు ఆర పెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడి క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని తెలిపారు. మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధి చేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాన్యం కొనుగోలుకు వ్యవసాయ శాఖ ఏఈవోలు క్షేత్రస్థాయిలో సహకరించి సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. గన్నీబ్యాగుల కొరకు పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ను, మాయిచ్చరైజు, వేయింగు మిషలన్‌లు, టార్పాలిన్ల కోసము మార్కెటింగ్ ఏడీని సంప్రదించాలని తెలిపారు. మిల్లర్లు ధాన్యం అన్‌లోడ్‌కు అవసరమైన గోదాములను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని కోరారు. గంటల తరబడి లారీలను వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సరఫరా చేస్తున్నా లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్‌చేశాక టార్పాలైన్లను కప్పాలని సూచించారు. పెండింగ్ సి.ఎం.ఆర్ నిర్దేశిత సమయంలో డెలివరీ చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్‌కుమార్, డిసీఓ కిరణ్ కుమార్, డిఆర్డిఓ కాలిందిని, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు భద్రాద్రి, మహేందర్, లారీ కాంట్రాక్టర్ రమణ పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవేన్స్‌లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారంరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు' 25మంది అర్జీదారులతో నేరుగామాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారంరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయంజరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# అట్టహాసంగా ముగిసిన జోనల్ గేమ్స్

*డిండి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



సోమవారం డిండిలోని ఆర్‌పిఆర్‌పి గురుకుల పాఠశాలలో నాలుగు రోజులు నుండి నిర్వహించిన జోనల్ నైన్ గేమ్స్ ఈరోజు ముగిసాయి ముఖ్యఅతిథిగా అడిషనల్ సెక్రటరీ హనుమంతునాయక్ విచ్చేశారు. వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను చాంపియన్స్ ట్రోఫీని అందజేశారు. వారిలో అథ్లెటిక్స్ ఇండివిద్యువల్ అండర్ 17 ఛాంపియన్ నక్షత్ర డిండి అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్ డిండి అథ్లెటిక్స్ అండ్‌గేమ్స్ అండర్ 19 ఇండివిడ్ ఛాంపియన్ భానుప్రియ ఓవరాల్ ఛాంపియన్ డిండి అథ్లెటిక్ అండ్ గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్ డిండి అథ్లెటిక్స్ అండర్ 14 ఇండివిజువల్ ఛాంపియన్ లక్ష్మీప్రసన్న జివిగుడెం ఓవరాల్ ఛాంపియన్ జిగూడెం అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్ నడిగూడెం గెలుపొందారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ హనుమంత్‌నాయక్‌తోపాటు ఆర్‌సిఓ అరుణకుమారి, స్థానిక ప్రిన్సిపల్ పద్మ, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, జెవిపి మధు బిందు, జోనల్ స్పోర్ట్స్ ఇంచార్జ్ జ్యోతిర్మయిదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డిండి జ్యోతి, ప్రిన్సిపాల్‌లు, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో హైవేపై పోలీసుల తనిఖీలు

**రూ.1.78లక్షలు స్వాధీనం**

*కట్టంగూర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కట్టంగూర్ హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సోమవారం కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి.రాజు ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా హైవేపై వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి డాక్యుమెంట్ లేకుండా తరలిస్తున్న ఒక వాహనంలో రూ.81 వేల నగదును మరో వాహనంలో రూ.97వేల 500లనగదును మొత్తం రూ.1లక్షా 78వేల ఐదువందలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ డి.రాజు వెల్లడించారు.



# ఎన్నికల ప్రచారాన్ని షురూ చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

*నకిరేకల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సోమవారం నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గ, శివాలయాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నకిరేకల్‌లో బిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

# టిఆర్ఎస్, కాంగ్రెస్‌లవి అమలుకాని హామీలు



**చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

టిఆర్ఎస్, కాంగ్రెస్‌లు అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని మాజి ఎంపి బిజెపి రాష్ట్ర నాయకుడు బూర నర్సయ్యగౌడ్ విమర్శించారు. సోమవారం పట్టణంలో బిజెపి నకిరేకల్లు నియోజకవర్గం బూత్‌స్థాయి ఆపై నాయకుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై నియోజకవర్గ నాయకులకు మార్గనిర్ధేశం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇస్తున్నారని విమర్శించారు. బిజెపి మాత్రం ఇచ్చేది చేసేది మాత్రమే హామీ ఇస్తుందని చెప్పారు. ప్రధానిమోడీ మీద ప్రజలకు నమ్మకం ఉన్నది అని అన్నారు. రేషన్ బియ్యం టీకాలు, టాయిలెట్లు, ఎరువుల సబ్సిడీ ఈ విధంగా ఎన్నో పథకాలు ప్రజలకు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఎన్నికల ఇంచార్జి కపిలవాయి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు. నియోజకవర్గంలో బిజెపినే టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయమని తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేపూరిరవీందర్, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోనిఅనిత, మాధురి ప్రభాకర్‌రావు, డాక్టర్ పాల్వాయి భ్రాస్కర్‌రావు, జిల్లా దళిత మోర్చ అధ్య క్షులు గోలి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్,పొట్లపల్లి నరసింహగౌడ్, కురేల శ్రీను, రాచకొండ గోపి, పల్సశ్రీను, కొరివిశంకర్, పబ్బు వెంకన్న, గంజిగోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## చిరుమర్తి లింగయ్య మూడవ సారి గెలిపించాలి: కూనూరు సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**



నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజలు బిఆర్ ఎస్‌పార్టీ అభ్యర్థిని చిరుమర్తి లింగయ్యను ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని అందుకు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమ కారుడు, పార్టీ సీనియర్ నాయకులు కృషి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయ కుడు, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పిలుపునిచ్చారు. దేశంలోనే ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్న నేత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మెనిఫెస్టో ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నాయకత్వంలో నల్లగొండ జిల్లాలో 12 ఎమ్మెల్యే స్థానాలు భారీ మెజార్టీతో గెలుస్తాయన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా కాంగ్రెస్‌లో చేరిక



**కేతేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వేముల వీరేశంని కలిసి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. మాజీ సర్పంచ్ కోట ప్రభావతి పుల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కూడా శ్రీనివాస్ ఎంపిపి పేరుమాళ్ళ శేఖర్, మాజీ జెడ్పిటిసివెంకట నర్సయ్య,కేతేపల్లి మండల కాంగ్రెస్ అధ్య క్షులు కంపసాటిశ్రీనివాస్, నకిరేకల్ నియోజకవర్గ యువజన నాయకుడు మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి భారీగా అధ్యక్షతనంలో భారీగా చేరడమైనది. టిఆర్ఎస్ పార్టీ నుండి కోట సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, వార్డు సభ్యులు వడ్డే దుర్గమ్మ, ఎగ్గడి వీణ, గ్రామపంచాయతీ కోఆప్షన్ మెంబర్ కోట విజయలక్ష్మి పూర్ణయ్య, వెంబడి కనకయ్య,పోకలి రామనాథం, మొదలగు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా కాంగ్రెస్‌లో చేరడమైనది.

## గాయత్రి దేవి దర్శనమిచ్చిన అమ్మవారు

**చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమ వారం అమ్మ వారు గాయత్రి దేవి అలం కరణలో దర్శనమిచ్చారు. అర్చ కులు దౌలతా బాద్ వాసు దేవశర్మ ఆచార్యతంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అనం తరం జరిగిన కుంకుమర్చనలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ శీలా సత్యనారాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న చెరికల వెల్లువ

### కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

### రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత ధోరణికి విసిగి పోయి..

### ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై చేరికలు- కోమటిరెడ్డి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం అధికారంలో ఉండి చేస్తున్న మోసాలను ఎండగట్టలేక విసిగిపోయిన నిజమైన ప్రజానాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత తెలంగాణ సాధనకు ముఖ్యురాలైన సోనియా గాంధీ హామి ఇచ్చిన ఆరుగ్యారంటీలకు ఆకర్షితులై నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రమంతటా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి నేతల చేరికలు వెల్లువెత్తుతున్నాయని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని వివేరా హోటల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన నకిరేకల్ శాసన సభ అభ్యర్తి వేముల వీరేశంతో కలిసి పాల్గొన్నారు.నార్కట్‌పల్లి, చిట్యాల, కట్టంగూరు,రామన్నపేట,కేతేపల్లి, నకిరేకల్‌కు చెందిన వివిధ హోదాలలో ఉన్న అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు వేముల వీరేశం ఆధ్వర్యంలో కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరియు వేముల వీరేశంలు పార్టీ కండువాలు కపి ్ర పార్టీలోకి ఆహ్వానించారు. నకిరేకల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు, రామన్నపేట, గ్రామలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీలో చేరారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోమటిరెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ప్రజాప్రతినిధులు,నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, గడ్డం పశుపతి, బింగి కొండయ్య,రాధారపు భిక్షపతి విజయలక్ష్మి, జెరిపోతుల భరత్, నూకల శంకర్ ,పుల్లెంల అచ్చాలు,వేముల నర్సింహ్మ,యానాల రాంరెడ్డి, మట్టిపల్లి శ్రీను, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేములకు మద్దతుగా ఆర్యవైశ్యులు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



నకిరేకల్ శాసన సభ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించబడిన వేముల వీరేశం కు మద్దతు తెలుపుతూ మండల ఆర్యవైశ్యులు సోమవారం ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌కు రాజీనామాలు చేసి కాంగ్రెస్‌లో చేరారు.నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజి అధ్యక్షుడు చల్లా వాసుదేవ్, ప్రస్తుత అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య తదితర ఆర్యవైశ్య నాయకులు ఆయన సమక్ష ంలో పార్టీలో చేరారు.వైశ్యులకు ఎల్లవేళలా మద్దతుగా ఉండాలని కోరుతూ ఆయనకు పూర్తి సహకారం అందజేస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

### ప్రచార రథంను ప్రారంభించిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

నకిరేకల్ శాసన సభ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నుండి భీఫాం పొందిన స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సోమవారం తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిఆర్ఎస్ గెలుపును కాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా చేసి చూపించారని, ప్రజలు నిజమైన అభివృద్ధికే పట్టం కడతారని గట్టి పమ్మకం తమకు ఉన్నదని అన్నారు.అనంతరం నూతన ఎన్నికల ప్రచార రథాన్ని చెర్వుగట్టు నుండి జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్, చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, సర్పంచ్ మల్గ బాలకృష్ణ,మేడి పుష్కలత శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, నాయకులు దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాసులు, దుబ్బాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# శ్రీనివాస్‌నగర్ గ్రామాన్ని సందర్శించిన ట్రైనీ ఎఎస్‌ఓలు



శిక్షణ అభ్యర్థుల బృందానికి సాదరంగా అహ్వానం పలికిన ఎంపిడి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ వెంకటరమణచౌదరి

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామాన్ని సోమవారం కేంద్ర ప్రభుత్వ ట్రైనీ ఎఎస్‌ఓలు సందర్శించారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచుకోనున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. అదే విధంగా హరితహారం, పల్లె ప్రకృతివనాలు, మిషన్ భగీరథ, రైతుబంధు, భీమా రుణమాఫి తదితర సంక్షేమ పథకాలపై గురించి ప్రజల అభిప్రాయం సేకరించి నివేదిక తయారు చేయనున్నట్లు తెలిపారు. ట్రైనీ అధికారులు రిషబ్ దేహరియా (మధ్యప్రదేశ్), హృతిక్ ముఖర్జి (జార్ఖండ్), దిలీప్‌కుమాం (ఉత్తరప్రదేశ్), అభయ్‌రాజ్‌సక్సె నా (ఉత్తరప్రదేశ్)లు శ్రీ/నివాస్‌నగర్‌కు చేరుకోవడంతో మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)లు వారిని సాదరంగా అహ్వానించారు. ఈనెల 20 వరకు మిర్యాలగూడలోనే ఉంటూ పలు పథకాలపై అధ్యయనం చేయనున్నట్లు ఎంపిడిఓ జ్యోతి లక్ష్మి తెలిపారు. పరిశీలన బృందానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, ఎపిఓ కళావతి, టిఎ రేణుక, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభ ఏర్పాట్ల పరిశీలన



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఈనెల 29న ముఖ్యమంత్రి కెసిఆర్ తిరుమలగిరి పట్టణంలో జరిగే తుంగతుర్తి సమరశంఖారావం బహిరంగసభకు ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతున్న నేపథ్యంలో సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌లు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభకు భారీగా జనసమీకరణ చేయనున్నందున సభ ఏర్పాట్లను వారు పరిశీలించారు. పార్టీ శ్రేణులంతా సిఎం సభ విజయవంతంపై దృష్టి సారించారు.

# నేడు బిజెపిలోకి శ్రీలతరెడ్డి



**గరిడేపల్లి,నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన మాజి మున్సిపల్ చైర్మన్ పోరెడ్డి శ్రీలతరెడ్డి నేడు బిజెపిలోకి చేరుతున్నారు. హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో ఆమె రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకోనున్నారు. గత నాలుగేండ్లగా బిఆర్‌ఎస్ పార్టీలో కొనసాగిన పోరెడ్డి శ్రీలతరెడ్డి బిఆర్‌ఎస్ నుంచి బిజెపిలోకి మారుతున్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో నేరేడుచర్ల టౌన్ అధ్యక్షురాలుగా, మున్సిఫల్ వైస్‌ఛైర్మన్‌గా ఆమె పనిచేశారు. పార్టీ మారుతుండటంతో ఆమె ఇటివల బిఆర్‌ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మున్సిఫల్ వైస్ ఛైర్మన్ పదవికి, కౌన్సిలర్ పదవికి రాజనామ చేశారు. శ్రీలతరెడ్డి బిజెపిలో చేరడంతో నేరేడుచర్ల పట్టణ,మండలంలో కొంతమేరకు రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని సర్వత్రా చర్చించుకుంటునారు.

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోరెడ్డి శ్రీలతరెడ్డి....?**

బిజెపిలో చేరుతున్న పోరెడ్డి శ్రీలతరెడ్డి భారీ లక్ష్యంతోనే ముందుకెళ్తున్నట్లుగా కనిపిస్తున్నది. ఆమె బిజెపిలోకి చేరిక ముందే ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ పొందేవిధంగా హామి తీసుకున్నట్లు సమాచారం. దీంతో హుజుర్‌నగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా మొదటి జాబితాలోనే శ్రీలతరెడ్డి పేరు ఉంటుందనే ప్రచారం జరుగుతుంది. బిజెపి తీర్థం తీసుకోకముదే ఇటివల కొద్దిరోజులుగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బిజెపి నాయకులు, ముఖ్య కార్యకర్తలో సమావేశాలు కూడా నిర్వహించారు. గత కొద్దిరోజులుగా శ్రీలతరెడ్డి బిజెపిలో చేరుతుందనే ప్రచారానికి మంగళవారం తెరపడనున్నట్లు తెలిసింది. నాలుగు సంవత్సరాల క్రితం ప్రత్యక్ష రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన శ్రీలతరెడ్డి బిఆర్‌ఎస్‌లో చురుకైన పాత్రే పోషించారు. పార్టీలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఆమె పాలుపంచుకున్నారు. దీంతోపాటు స్వంతంగా అనేక ప్రజాసేవా కార్యక్రమాల్లో ఆమె తనదైన శైలిలో ముందుకుసాగారు. బిఆర్‌ఎస్‌లో మంచి గుర్తింపు పొంది అనేక ముఖ్య పదవులు అలంకరించినప్పటికి ఎమ్మెల్యేగా పోటిచేయడమే లక్ష్యంగా ఆమె తన రాజకీయ ప్రస్థానాని న్ని ముందుకు సాగించారనటానికి తాజా రాజకీయ పరిణామాలు బలం చే కూరుస్తున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ ఎల్‌ఎల్‌బి చదివిన శ్రీలతరెడ్డి చిన్నతనం నుంచే పాఠశాల, కళాశాలలో నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంది. చిన్నతనంలోనే పాఠశాల ప్రెసెడెంట్‌గా, కళాశాలలో ఆంధ్రమహిళాసభ హైదరాబాద్ రిప్రజెంటివ్‌గా పనిచేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ఆర్ఐ గా అబుదాబీలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. 2010లో గల్ఫ్‌లో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారంకోసం హైదరాబాద్‌లో అనేక వర్క్‌షాపులు నిర్వహించారు. చిన్ననాటి నుంచే ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనటం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా ప్రజలకు మరింత సేవలందిస్తు వారికి చే రువ అయ్యేందుకు రాజకీయం మార్గాన్ని ఎంచుకున్నట్లు శ్రీలతరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. బిజెపిలోకి చేరుతున్న శ్రీలతరెడ్డికి బిజెపి క్యాడర్, నాయకత్వం, కార్యకర్తలు తనకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆమె ఆశిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న బిజెపి నాయకులు కొంతమంది ఎమ్మెల్యే టిక్కెట్‌కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే టిక్కెట్‌ను బిజెపి నుంచి దకి ౦చుకోవటంలో శ్రీలతరెడ్డి ఎంతమేరకు సఫలీకృతం అవుతుందో మరో నాలుగురోజులు వేచిచూడాల్సిందే.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**కొండమల్లేపల్లి 16 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో బెల్టు షాపు నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడంతో పాటు రూ.2 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందని కొండమల్లేపల్లి సిఐ రాఘవేందర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో బెల్టు షాపు నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్టు షాపు నిర్వాహకులు ఎన్నికల కోడ్ మేరకు నడుచుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది వెంకటేశ్వర్లు, జగన్ నాయక్, ప్రవీణ్‌కుమార్, వెంకటకృష్ణ, బాలాజీ, శేఖర్, వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా భీఫామ్ అందుకున్న సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట అక్టోబర్ ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గ టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ముచ్చటగా మూడవసారి ప్రకటించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా బీఫామ్ ఆలేరు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అందుకున్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తూ ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమై మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిచి కేసిఆర్‌కు బహుమతిగా ఇస్తామని గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రిని మూడోసారి ఆశీర్వదించాలి

**బిపిఎల్ కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడ లేదు**

**శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**నల్లగొండ, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మూడోసారి ప్రజలు ఆశీర్వదించాలని శాసన మండలి చైర్మెన్ గుత్తా సఖేందర్‌రెడ్డి కోరారు. సోమవారం నల్గొండ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిన కెసిఆర్ మరో ఐదేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. బిపిఎల్ కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడ లేదని గుత్తా గుర్తు చేశారు. రైతు భీమాకు సమానంగా కెసిఆర్ భీమా అందించడం సంతోషకరమన్నారు. రైతులపై కెసిఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనంగా మరోసారి రైతుబంధు మొత్తాన్ని పెంచారన్నారు. వచ్చే ఐదేళ్లలో రైతుబంధు మొత్తాన్ని ఎకరాకు 16 వేలు చేయబోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన చేయకపోయిన దాన్ని లెక్క చేయకుండా రైతు సంక్షేమమే ధ్యేయంగా పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఒక తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. మహిళ సంక్షేమం కోసం మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, పెన్షనర్లకు, కుల వృత్తులకు పెన్షన్ మార్చి నెల నుంచి 3016



సంవత్సరానికి 500 పెంచుతూ ఐదేళ్లలో 5 వేల రూపాయలు, వికలాంగులకు 6 వేల వరకు పెంచడం దేశానికే మార్గదర్శకంగా ఉందన్నారు. అగ్రవర్ణాల్లోని పేద పిల్లలకు కూడా రెసిడెన్షియల్ స్కూళ్లు పెట్టాలనుకోవడం మంచి నిర్ణయం అన్నారు. అసైన్డ్ ల్యాండ్ పట్టాదారులకు సంపూర్ణమైన హక్కులు కల్పించాలని ఆలోచనతో ఉన్నారని చెప్పారు. మైనార్టీల సంక్షేమాన్ని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లాలనే యోచనతో ముఖ్యమంత్రి ముందుకెళ్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి
- చైర్మన్‌తోపాటు కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవితోపాటు 21, 22, 24 వార్డుల కౌన్సిలర్లు గాయ త్రి భాస్కర్, అమరబోయిన సతీష్, గుంజ భవానిలు సోమవారం కాంగ్రెస్ పార్టీ 3వ వార్డు కౌ న్సిలర్ కోతి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు బిఆర్ఎస్ నాయకులు గెల్లి రవి, ఎడ్ల విజయ్, వీర్లపాటి భాస్కర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మా ట్లాడుతూ పార్టీలో చేరిన చైర్మన్, కౌన్సిలర్లకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ వల్ల జరుగుతున్న అవినీతిని ఎదిరించి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్, వేముల వరలక్ష్మి, సరిత వీరారెడ్డి, రాజానాయక్, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, ధనమ్మ, గంగసాని యల్లారెడ్డి, సులువ చంద్రశేఖర్, ముశం సత్యనారాయణ, గజ్జి ప్రభాకర్ పాల్గొన్నారు.



# పంతంగి టోల్ గేట్ వద్ద భారీగా నగదు పట్టివేత

**చౌటుప్పల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** సాదారణ అసెంబ్లీ ఎన్నికల కోడ్‌లో భాగంగా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు వద్ద సోమవారం భారీగా నగదు పట్టుబడినట్లు పోలీస్ ఎస్ఐ యాదగిరి తెలిపారు. చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో హైద్రాబాద్ మణికొండకు చెందిన కర్నాటి రామలక్ష్మి వాహనంలో రూ.2.50 లక్షలు, ఖమ్మంకు చెందిన ముప్వా మాల్యాద్రి వాహనం నుంచి రూ.2.12 లక్షలు, చౌటుప్పల్ మండలం మల్కాపురంకు చెందిన ఈడ్దుల మస్తాన్‌బాబుకు చెందిన వాహనం నుంచి 4.70 లక్షలు, గుంటుకు చెందిన పాటేటి వంశీకృష్ణకు చెందిన వాహనం నుంచి 4.50 లక్షల చొప్పున తనిఖీల్లో లభించినట్లు ఆయన తెలిపారు. సీజ్ చేసిన డబ్బును నల్లగొండ ఎస్‌టిఓకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకులు పలువురు సస్పెండ్



**మోటకొండూరు ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు పలువురిని సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పల్లా వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పాల్పడిన ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని అన్నారు. ఆలేరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్ల గౌరయ్య, మండల ఉపాధ్యక్షులు ఎత్తరి బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, పాల సంఘం చైర్మన్ కొల్లూరి మల్లేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, సెక్రటరీ జనరల్ బొలగాని మోహన్, బొట్ల నరసింహ, భూమండ్ల బీరయ్య, కొల్లూరు యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ యాదవ్, బుగ్గ భాస్కర్, నక్కిర్త ఉప్పలయ్య, రేగు నాగులు, భూమండ్ల అయిలయ్య, యాదయ్య, బొట్ల శ్రీనివాస్, జివిలికపల్లి వెంకటేష్, దడిగే మధు, గంధమల్ల మధు, బొట్ల మహేష్, పల్లపు మధు పాల్గొన్నారు.

# లింగారెడ్డి రాకతో 40 సంవత్సరాల ఆత్మీయత గుర్తుకొస్తుంది : జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15 :** మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం వారితో నాకు ఉన్న 40 సంవత్సరాల ఆత్మీయత గుర్తొస్తుందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం హాలియాలోని మలిగిరెడ్డి లింగారెడ్డి నివాసంలో వారి చేరిక సందర్భంగా మాట్లాడుతూ ఆత్మీయులంతా ఒకరొకరుగా అభిమానంతో తిరిగి రావడం సంతోషనిస్తుందన్నారు. అనంతరం వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మలిగిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ ఈరోజు నేను మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరానని మరో వేదికగా నాయొక్క అనుచరులు, అభిమానులను పార్టీలోకి తీసుకువస్తానన్నారు. కార్యక్రమంలో సాగర్ పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, రావుల చినబిక్షం, నాయకులు శంకర్‌నాయక్, గౌని రాజారమేష్‌యాదవ్; జూపల్లి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, మందా నరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, అశోక్‌రెడ్డి,



వెంపటి శ్రీనివాస్; పాంపాటి శ్రీనివాస్, మొయినుద్దీన్, నకిరేకంటి సైదులు, వర్కాల శేఖర్‌రెడ్డి, మాధవరం నరేందర్, రామాంజిరెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి సైదులు, రిక్కల వెంకట్‌రెడ్డి, పోషం వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాఘవరెడ్డి, అలుగుల రమణారెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి, ఉన్నం శ్రీనుబాబు, నామని సుధాకర్, బాలునాయక్, గోవర్ధన్, బూడిద ఏసు,కనకరాజు కొండలు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీ చేరికలు





**పెద్దవూర, ప్రభాతవార్త. అక్టోబర్ 15:** మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల, వార్డు మెంబర్లు సోమవారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జానా సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా జైవీర్, జానారెడ్డి వారిని సాదనంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో మాటలు తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించి పార్టీ ఘనవిజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పెద్దవూర మండలంలోని పలు గ్రామాల నుంచి ఇద్దరు సర్పంచ్‌లు, ఇద్దరు ఉపసర్పంచ్‌లు, 25 మంది వార్డు మెంబర్లు, 800 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ నాయకులు తమ కార్యకర్తలకు మాత్రమే పంచిపెడుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వేయడం వరకే కానీ వాటిని నింపడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. దీంతో విద్యార్థులు ఆ త్మ హ త్య లు చేసుకుంటున్నారన్నారు. రుణమాఫీ ఇప్పటికి చాలా మందికి ఇంకా పడలేదన్నారు. వడ్డ వారికి వారి అప్పు వడ్డీకి సరిపోవడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, శంకర్‌నాయక్, పబ్బు గిరి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, ఎంపీటీసీ కత్తి లక్ష్మీముత్యాల్‌రెడ్డి, సుంకిరెడ్డి సంజీవరెడ్డి, ప్రభావతి, నరాల కొండయ్య, ఊరె వెంకన్న, ఇంద్రకంటి వెంకట్‌రెడ్డి, జ్యోతికృష్ణ, కిషన్‌రావు, చీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండలో రూ.3లక్షల పైచిలుకు నగదు సీజ్



**వలిగొండ ప్రభాతవార్త:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ గౌడ్ ప్రకారం చేపట్టిన తనిఖీల్లో భాగంగా వలిగొండ మండలంలో స్థానిక పోలీసులు తనిఖీలు చేస్తుండగా హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా సీటు కింద ఉన్న డిక్కీలో రూ.3,01,650 ఉన్నట్లు గుర్తించి ద్విచక్ర వాహనాన్ని, పట్టుబడిన నగదును సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ సోమవారం తెలిపారు. పట్టుబడిన నగదుకు తగిన ఆధారాలు చూపించి తీసుకెళ్లాలని అన్నారు. ప్రస్తుతం ఈ నగదుని డీటీఓ భువనగిరిలో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



*నిడమనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని బాలాజి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా మాజీ మంత్రి, మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీలోకి చేరిన వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ ం తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం రాజ్యమేలుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను తెలంగాణలో తప్పకుండా అమలు చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తెల ంగాణ ప్రజలు బిఆర్ఎస్, బిజెపిలకు ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జ య వీర్‌రెడ్డి మాట్లాడుతూ నా గార్జునసాగర్ ని యో జ కవర్గంలో కుందూరు జానారెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు, బడా వ్యాపారవేత్తలకు కొమ్ము కాస్తుందని, పేద, మధ్య తరగతి ప్రజలను కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో నాగార్జునసాగర్, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలంతా నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్య, బొల్లం శ్రీను, మాజీ ఎంపిటిసి మెరుగు మధు, అంకతి వెంకటరమణ ఆధ్వర్యంలో ఇండ్ల కోటయ్యగూడెం నుండి సుమారు 100 మంది మహిళలు, యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రంగసాయిరెడ్డి, జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి, శంకర్‌నాయక్, కొండా శ్రీనివాస్‌రెడ్డి, చేకూరి వంశీ, ఎంపిటిసి రాణి రమేష్, శివమారయ్య, ఇండ్ల నర్మద, వెంకటరమణ, కోట్ల సైదయ్య, వున్నం వెంకన్న, ప్రభాకర్, మంగినపల్లి వెంకటయ్య, జంగిలి నర్సయ్య, నాగరాజు, మజ్జిగపు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

*నిడమనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముప్పారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలంపల్లి కృష్ణ ఆధ్వర్య ంలో సుమారు 100 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ముప్పారం సమితి గ్రామశాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, రెండవ వార్డు మెంబర్ చేగొండి శంకర్, కంచి శ్రీనివాస్, దారం యాదగిరి, కొండలు, మానుపాటి ఏసు, ఆదిమళ్ల వెంకన్న, కుంచం రాంబాబు, ఓర్సు నాగరాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి రంగశాయిరెడ్డి, మేరెడ్డి వెంకట్ రాహుల్, నందికొండ జడ్పీటీసి రామేశ్వరి వల్లభ్‌రెడ్డి, అంకతి సత్యం, ఆలంపల్లి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కాళ్లు మొక్కి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం

**-మిర్యాలగూడ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీకి కేటాయించాలని..లేదంటే ఏ త్యాగానికైనా సిద్ధం**

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మిర్యాలగూడ అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సిపిఎం, కాంగ్రెస్ పొత్తుల్లో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ స్థానం సిపిఎంకి కేటాయిస్తున్నట్లు వస్తున్న ఊహగానాలను ఖండిస్తూ సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా పార్టీని నమ్ముకొని ఉన్నామని, తీరా ఎన్నికల పొత్తులలో సిపిఎంకు సీటు కేటాయిస్తే సహించేది లేదన్నారు. సర్వే రిపోర్ట్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వకపోతే ఏ త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్న తరుణంలో ప్రజలను అయోమయానికి గురిచేసి కాంగ్రెస్ పార్టీ మరో తప్పు చేయువద్దని కోరుకుంటున్నామన్నారు. సిపిఎం పార్టీకి కేటాయిస్తున్నట్లుగా మీడియాలో జరుగుతున్న ప్రచారంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అయోమయానికి గురవుతున్నారన్నారు. గెలిచే స్థానాన్ని సిపిఎంకు కేటాయిస్తే పార్టీ నష్టపోతుందన్నారు. సేవ్ కాంగ్రెస్ సేవ్



మిర్యాలగూడ కాంగ్రెస్ టికెట్ అనే నినాదంతో మంగళవారం ఉదయం 6గంటలకు దామరచర్ల మండలం రాళ్లవాగుతండాలోని రాగ్యానాయక్ స్థూపం నుండి మిర్యాలగూడ రాజీవ్ చేరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసి బెజ్జం సాయి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి,కొమ్ము శ్రీనివాస్, నాగలక్ష్మి, అనిత,యాదిగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి,జానీ, మాజీ కౌన్సిలర్ లక్ష్మినారాయణ,నాయకులు అర్జున్, నాగునాయక్, గోదాల జానకిరాంరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, బిఎల్అర్ బ్రదర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో పలువురి చేరిక

*త్రిపురారం,16అక్టోబర్,ప్రభాతవార్త:*



మండలంలోని అంజనపల్లి , కంపసాగర్ , కోమటిగూడెం గ్రామాలకు చెందిన పలువురు బిజెపి కార్యకర్తలు సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సాగర్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బూర కృష్ణ,బుర్రి శ్రీను,అనుముల శివ తదితతరలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామిలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు.

# దేవాలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురం గుట్లపై కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీసరస్వతి దేవాలయంలో సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, సతీమణి జయ, కుమారులు చైతన్య, సిద్ధార్థలు సందర్శించి స్వామి అమ్మవారలకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అలయ కమిటి చైర్మన్ డాక్టర్ టి.శరత్‌బాబు అధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి విజయం సాధించాలని పండితులు కోరారు. ఈ కార్యక్రమంలో రాంమూర్తి, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, రామకోటేశ్వర్‌రావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి యాదగిరి నియామకం

*నిడమనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి యాదగిరిని నియమిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎంపి రాహుల్‌గాంధీ ఉత్తర్వుల మేరకు కొత్తపల్లి యాదగిరిని నియమిస్తూ జారీ చేసిన నియామక పత్రాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి, ఎంపిటిసి రమేష్, రాణి, మేరెడ్డి వివేక్‌బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, కోలా శ్యామ్, పట్టణ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడి 1.77లక్షల నగదు,15వేల మద్యం స్వాధీనం

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా వాహన తనిఖీల్లో సోమవారం రూ.1.77లక్షల నగదు, 15వేల విలువైన మద్యం పట్టుబడినట్లు మిర్యాలగూడ డిఎస్పి కె.వెంకటగిరి తెలిపారు. ఎన్నికల్లో కోడ్ అమల్లో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా పెద్దవూర మండలం పోతునూరు టోల్‌ప్లాజా వద్ద లక్షరూపాయల నగదు, నిడమనూరు మండలకేంద్రం శివారులో రూ.77లక్షల నగదు పట్టుబడినట్లు అయన తెలిపారు.

# ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

మోతె, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

బీఫామ్‌తో వస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మోతె మండల బీఆర్ఎస్ శ్రేణులు గుంజలూరు స్టేజి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గుంజలూరు స్టేజి నుండి కోదాడ వరకు బైక్, కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోదాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో చేసి చూపామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కేసీఆర్ మెనిఫెస్టో చూసి ప్రతి పక్షాలు చతికల పడ్డాయన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇటువంటి ప్రజా సంక్షేమ మెనిఫెస్టో ప్రకటించలేదన్నారు. మీ అభిమానం చూసే కేసీఆర్ రెండోసారి బీఫామ్ ఇచ్చి ఆశీర్వదించారని భారీ మెజారిటితో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా పంపించాలన్నారు. ఇదే అభిమానం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీపై ఉంటుందని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు



వెంకటేశ్వరరావు, సర్పంచుల ఫోరం అద్యక్షులు పోనుగోంటి నరసింహారావు, ఎంపీటీసీల ఫోరం అద్యక్షులు కాంపాటి వెంకన్న, మిక్కిలి నేని సతీష్, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల యూత్ అద్యక్షులు జానీ పాషా, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, దేవుల, రామకోటయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అద్యక్షులు పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు, మల్లన్న, యువసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నెలరోజుల అజ్ఞాతం వీడి సూర్యాపేటకు చేరిన వట్టెజానయ్య యాదవ్

సూర్యాపేట అక్టోబర్ 16 ప్రభాతవార్త:



బి ఆర్ ఎస్ పార్టీకి, ఎన్ డీసీఎంఎస్ చైర్మన్ పదవికి రాజీనామాఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేరిన వట్టెజానయ్య యాదవ్ అనంతరం సూర్యాపేట బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుసూర్యాపేట జిల్లాకేంద్రం : సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో మాజీ బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ ఎన్ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ నెల రోజుల అజ్ఞాతం వీడి భారీ ర్యాలీతో బీఎస్పీ తెలంగాణ చీఫ్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కేవలం కాంప్ ఆఫీస్, ప్రగతిభవన్ కే పరిమితమవుతున్న జిల్లా మంత్రి, తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డిని ప్రశ్నించినందుకు నాపై తప్పుడు కేసులు పెట్టించాడన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికే మిమ్మల్ని గెల్పించాము తప్పా, వాటికి కోసం ప్రశ్నించిన నన్ను, బహుజనవాదులను అణచివేయ్యడానికి కాదు అన్నారు. బానిసలాగ ఇంకెన్నాళ్లు బహుజనులకోసం పోరాడుతా, పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే నా వల్ల ఎవరైనా నిజంగా నష్టపోయుంటే, నా వైపు నుండి ఏదైనా తప్పుజరిగుంటే వారికి తప్పక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఈ రోజు నాకు స్వాగతంపలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించి విజవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజక బీఎస్పీ ఇంచార్జి వట్టె రేణుక యాదవ్, ఇతర బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులతో రాజాపేటలో బతుకమ్మ పండుగ

రాజాపేట ప్రభాతవార్త:



బతుకమ్మ పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మూడవరోజు రాజాపేటలోని ఆర్యవైశ్య మ హి ళలు ఏకరూప దుస్తులతో గౌరవమ్మను పూజిస్తూ బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. బతుక ్మమ్మలో గౌరమ్మని ఏర్పాటు చేసి స్థానిక శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఒకే చోట బతుకమ్మలను పెట్టి పండుగ జరుపుకున్నారు. ఒకే రకమైన దుస్తులను ధరించిన ఆర్యవైశ్య మహిళలు గౌరమ్మ బతుకమ్మల పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ పూజలు చేసి పండుగ చేసుకున్నారు. అనంతరం ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కొలనులో నిమజ్జనం చేసి, ప్రసాద వితరణ చేశారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్, ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆలేరులోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, బీఎల్ఓ, సూపర్‌వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, సెక్టోరియల్ అదికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ బూత్ స్థాయిలో అధికారులు ప్రతి ఒక్కరి ఓటును ఓటరు లిస్టులో క్షుణంగా పరిశీలించాలని సూచించారు. వికలాంగులు, 80 సంవత్సరాలు దాటిన ఓటర్ల జాబితాను తయారు చేయాలని వివరించారు. పంచాయితీ కార్యదర్శులు తమతమ పోలింగ్ బూత్‌లో ఓటర్లకు కనీస సౌకర్యాలు చూడాలన్నారు.

## బీఎస్పీ సభకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

పెన్‌పహాడ్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

బీఎస్పీ పార్టీ అభ్యర్థి ఒట్టే జానయ్య యాదవ్ ఆశీర్వాద సభను సూర్యాపేటలో సోమవారం రాష్ట్ర నాయక ుల ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండలం నుండి పార్టీ శ్రేణులు బారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వట్టే జానయ్య యాదవ్ బారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అందుకు ఈ ఆశీర్వాద సభే నిదర్శనం అన్నారు. బహుజనుల కోసం ఏర్పాటు చేసిన బీఎస్పీ పార్టీని సూర్యాపేట బీఎస్పీ అభ్యర్థి ఒట్టే జానయ్యయాదవ్ గెలుపు కోసం కృషి ప్రతి ఒక్కరు చేయాలన్నారు. తరలివెళ్లిన వారిలో ఆ పార్టీ మండల నాయకులు రాజు, లింగయ్య, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా కనకదుర్గ

పెన్‌పహాడ్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



దేవి శరన్నరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రెండవ రోజు కనకదుర్గ దేవి బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా మండలంలోని లింగాల గ్రామంలో కనకదుర్గ ఆలయంలో పురోహితులు ఇటువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ విగ్రహం వద్ద మహిళలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మామిడి వెంకన్న, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## యువత చూపు బీఆర్ఎస్ పార్టీ వైపే డీపీసీసీ చైర్మన్

ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై రాష్ట్రంలో యువత బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తుందని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున యాదగిరిగుట్ట గొంగిడి నివాసంలో ఆలేరు మున్సిపాలిటీ 4వ వార్డు నుండి 50 మంది యువత సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అత్యదిక మెజారిటీతో గెలుపొంది హ్యాట్రిక్ విజయం గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేస్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, కుత్తటి అంజన్‌కుమార్, బింగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు సన్మానం

ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ అబ్యర్థిని ఇటీవల ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్యను ప్రకటించడంతో ఈ విషయం తెలుకొని ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం రోజున యాదగిరిగుట్ట బీర్ల ఐలయ్య నివాసంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుళ్ల సిద్దులు, వట్టిపల్లి సిద్దిమలయ్య, మాజీ సర్పంచ్ కుల్ల నర్సింహులు, వట్టిపల్లి సిద్దిరాజు, పల్లె శ్రీనివాస్, పర్శి నరేష్, గజరాజు, ప్రకాస్, నీలం కార్తిక్, వినయ్, ఉత పవన్, రాజేస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

ఆలేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యమని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆలేరు మున్సిపల్ పరిధిలోని 9 వార్డు మధు కుటుంబానికి జీవనోపాది కొరకు ఉచితంగా కుట్టు మిషన్ పంపినీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్య వైద్యం ఉపాది లక్ష్యం కోసమే సేవ చేయడం కోసం ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మండల అద్యక్షులు కలకుంట్ల లోకేస్, వెంకటేష్,

# ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి ఐలయ్య ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం

**బొమ్మలరామారం ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య మొదటి విడత ప్రచారంలో బొమ్మలరామారం మండల రపజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య పేరును అధిష్టానం ప్రకటించిన వెంటనే ప్రచారంలో ఐలయ్య దూకుడు పెంచారు. సోమవారం బొమ్మలరామారం మండలంఒల విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు బొమ్మలరామారం మండల కేం ద్రంలోని గట్టు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అనంతరం పెద్ద పర్వతాపురం మునిరాబాద్ ప్యారారం సోమాజిపల్లి సోలిపేట బోయిన్ పల్లి వాలు తండా సీత తండా లక్క తండా గోవిందు తండాలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య ఏ గ్రామానికి వెళ్లిన ఏ తండాకు వెళ్లిన ఐలయ్య ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పెద్ద పర్వతపురం జరిగిన సభలో ఐలయ్య మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తా అని అప్పుల తెలంగాణగా మార్చి తన కుటుంబాన్ని మాత్రం బంగారు కుటుంబంగా మార్చుకున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భుజాన వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘానికి చెందిన 40 మంది యువకులు ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మహిళా అధ్యక్షురాలు సునీత రవీందర్ నాయక్‌తో పాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజకవర్గ, మండల స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో గుండాల మండలం సీతారాంపురం గ్రామం నుండి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మోట కొండూర్ మండలం చాడ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ బిరుదు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడేపు అశోక్, బొడిడె సతీష్, జోగు సోమారాజు, బీజేపీ పార్టీ సీఇనయర్ నాయకులు నోముల సోమల్లేష్, పెగ్గెపురం శేఖర్, ఆకుపత్ని ఉమేష్ చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏండి.ఖలీల్, ఏఎంసీ మోత్కూర్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, గుండాల జడ్పిటిసి గోల్కొండ రాములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరి కాశయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సీతారామపురం ఉపసర్పంచ్ పాలడుగు మల్లేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ నియోజకవర్గం యూత్ కమిటీ మలిపెద్ది విక్రమ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక స్వామి తదితరులు పాల్గొన్నారు. మోటకొండూరు మండలం చాడ గ్రామం నుంచి పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిలివేరు సతీష్, శనివారం నరేష్, దేవల వీలందర్, ఎండి.జాకీర్, నాగిల్ల సురేష్, సకినాల చందు, చింతక్రింది శివశంకర్, వీరఘాని పవన్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాల్గా సిద్ధులు, నియోజకవర్గ యూత్ కార్యదర్శి కంకటి నరేష్ గౌడ్, పిఎసిఎస్ వంగలి డైరెక్టర్ ఎండి.మహమ్మద్, చాడా వార్డు మెంబర్ వెంకటేష్, చాడ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బెజ్జరబోయిన సతీష్, ముస్త్రాల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల వేళలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## -ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట ఎంపిడిఓ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి యాదగిరిగుట్ట మండల పరిధిలోని సెక్టరల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బూత్ లెవెల్ అధికారులతో యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఓటర్ జాబితాపై వచ్చు క్లెయిమ్స్, ఆబ్జెక్షన్‌లు మొదలగునవి నిబంధనలను అనుసరించి నిర్ణీత వ్యవధిలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పోలింగ్ బూత్‌లలో అవసరమైన కనీస సౌకర్యాలు, అదనపు సౌకర్యాలు ముందే సమకూర్చు కోవాలని, ఎన్నికల సంఘం వారి నిబంధనలను అనుసరించి అన్ని స్థాయిలలోని సిబ్బంది ఎలాంటి లోపాలు లేకుండ తమ విధులు నిర్వర్తించి ఎన్నికలు సజావుగా పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద ప్రచారం ప్రారంభం చేసిన బీర్ల

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి పాదాలు వైకుంఠ ద్వారం వద్ద నూతన ఫార్చునర్ వాహనానికి, నూతన ప్రచార రథానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పూజలు నిర్వహించి, ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం సైదాపూర్ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొమ్మలరామారం మండలం పెద్ద పర్వతాపూర్ గ్రామంలో ప్రచారం ప్రారంభించనున్నారు. రెండు రోజులపాటు బొమ్మలరామారం మండలంలో బీర్ల ఐలయ్య ప్రకారం కొనసాగుతుంది.



## యాదాద్రి భువనగిరి వార్త

# మద్యం పట్టివేత

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



మండలంలోని కప్రాయిపల్లిలో బెల్ట్‌షాపులపై స్థానిక ఎస్సై డీ.నాగరాజు దాడులు చేసి అక్రమంగా ఉంచిన మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మద్యం విక్రయిస్తున్న కొంగరి పరుశురాములపై కేసు నమోదు చేసినట్లు మద్యం విలువ రూ.14,177లు ఉన్నట్లు తెలిపారు.

**-రూ.2.39లక్షలు సీజ్**

మండలంలోని కప్రాయిపల్లి అంతర్‌జిల్లా చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.2లక్షల 39వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డీ.రాజు నాగరాజు తెలిపారు. మండలంలోని పల్లెర్లకు చెందిన వస్తువ్పల స్వామి నగదును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మోటకొండూర్ ప్రభాతవార్త:**



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణ చారి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకావాలని, సమయపాలన పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని అన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజు రోగుల పేర్లను రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి మోజెస్, హారిక, దేవవర, ధనమ్మ, సునంద, స్వాతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్లు సత్తయ్య యాదవ్ అకస్మిక మృతి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లి జూలూరు గ్రామానికి చెందిన మెట్లు సత్తయ్య యాదవ్(60) సోమవారం భువనగిరిలో జరుగుతున్న ప్రజా ఆశీర్వాద సభకు వెళ్లి, భువనగిరి కాలేజీ గ్రౌండ్‌లో మీటింగ్ ప్రాంగణముకు వెళుతూ ఉండగా ఒక్కసారిగా కుప్పకూలంగా గ్రామానికి సంబ ంధించిన నాయకులు హుటాహుటిన భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఇతనికి గతంలోనే బైపాస్ సర్జరీ అయ్యిందని అంటున్నారు. ఇతనికి ఇద్దరు బిడ్డలు, ఒక కొడుకు ఉన్నారు. వీరికి పెళ్లిళ్లు అయ్యాయి.



# వాసవి వనిత క్లబ్‌ల ద్వారా ఒకేరోజు 6 సేవా కార్యక్రమాలు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

వాసవి వాసవి వనితా క్లబ్‌లు సోమవారం ఒకేరోజు ఆరు సేవా కార్య క్రమాలు నిర్వహించి దయాగుణాన్ని చాటాయి. దేవాలయ నిర్మాణానికి ఆర్థిక చేయూత, సిమెంట్ బల్లలు, మంచినీటి ట్యాంక్ వితరణ, నిరుపేద విద్యార్థికి ఆర్థిక చేయూత, మరో నిరుపేదరాలికి బియ్యం పంపిణీ తదితర కార్యక్రమాలతో బిజీ బిజీగా గడిపారు. మొదట మండల పరిధిలోని దిర్శించర్ల సాయిబాబా ఆలయంలో పాలరాతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఇదే సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో సేవలందించారు. అంతకుముందు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి సాయిబాబా దేవాలయానికి రూ.15 వేలు విరాళంగా అందించగా, గెల్లి రాంప్రసాద్, గెల్లి లక్ష్మీనరసింహారావు రూ.50 వేలు, వాసవి క్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ రూ.5వేలు, వనితా క్లబ్ అధ్యక్షులు వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు రూ.20 వేలు విరాళంగా అందజేయడంతోపాటు క్లబ్ తరపున 500 లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్, 2 సిమెంట్ బల్లలు దేవాలయానికి అందజేశారు. నేరేడుచర్ల ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో క్లబ్ సభ్యులు భువనగిరి అంజయ్య కళావతి దంపతులు వారి మనువడు, మనవరాలు శరణ్య, తేజస్సుల పుట్టిన రోజు సందర్భంగా నిరుపేద విద్యార్థిని విద్యాభ్యాసం కోసం రూ.11 వేలను విద్యార్థిని తల్లిదండ్రులు గండె రామకృష్ణ, అశ్వినిలకు



అందజేశారు. తదనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా వనితాక్లబ్ కోశాధికారి యాగా భాగ్యలక్ష్మి శ్రీనివాసరావు ఒక నిరుపేదరాలికి 25 కేజీల బియ్యం విరాళంగా అందజేశారు. ఆయా కార్య క్రమాల్లో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కందిబండ వాసంతి, వాసవి క్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వనితా క్లబ్ అధ్యక్షులు వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావులు, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారి యాగా భాగ్యలక్ష్మి, పొలిశెట్టి అశోక్, భువనగిరి అంజయ్య, ఊటుకూరు నటరాజు, ఉప్పల పుల్లయ్య, పాల్వాయి గోపాలకృష్ణ, కందిబండ హరిబాబు, మధు, జూలూరు అశోక్, గెల్లి రాంప్రసాద్, గెల్లి లక్ష్మీనారాయణ, బోనగిరి కళావతి, యాగా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

ఈనెల 19న సూర్యాపేటలో జరుగు సిఐటియు జిల్లా స్థాయి వర్ క్షాప్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు కోరారు. సోమవారం నేరేడుచర్లలో జరిగిన సిఐటియు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్నభోజన కార్మికులకు కనీస వేతనం రూ.25వేలు ఇవ్వడంలో గానీ, వారి సమస ్యలు పరిష్కరించడంలో గానీ, అసంఘటితరంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయడంలో రైస్ మిల్లు డ్రైవర్లు, హమాలీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు.



సూర్యాపేటలో జరుగు జిల్లా స్థాయి వర్క్‌షాప్‌లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల కన్వీనర్లు నీలా రామ్మూర్తి, ఎస్‌కె.యాకూబ్, ఎల్ల సైదులు, కోదాటి సైదులు, అంజి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనా ్నరు.

# గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ విజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం అమ్మవారిని శ్రీగాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పంచ ముఖాలతో ఉండే గాయత్రిదేవి స్వరూపానికి ఎంతో విశిష్టతఉంది. తెల్లవారుజాము నుండే అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరించగా భక్తులకు దర్శనమిస్తున్నారు. గాయత్రిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు దుర్గగుడికి తరలి వచ్చారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు,



ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, మొలుగు రామకిశోరాచార్యుల ఆధ్వర ్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో ఆలయ కమిటి అధ్యక్షులు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామ కోటేశ్వరరావు భక్తుల ఏరా ్ట్లను పర్యవేక్షించారు.

# పార్టీ అధ్యక్షుని చేతుల మీదుగా బిఫాం అందుకున్న పుట్ట మధు

మంథని - (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా సోమవారం మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్ బిఫాం అందుకున్నారు. ప్రగతి భవన్‌లో బి ఫాంను అందించారు. గతనెలలో ఎమ్మెల్యే ్య అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి నేడు బిఫాం అందించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ తనకు మూడోసారి బిఆర్ఎస్ పార్టీ బిఫాం అందించిన పార్టీ అధ్యక్షుడు కెసిఆర్,, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూ ఇండియా పార్టీ అభ్యర్థిగా జనగామ తిరుపతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

న్యూ ఇండియా పార్టీ రాష్ట్ర కన్వీనర్‌గా జనగామ తిరుపతి పార్టీ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాలు చేస్తూ ప్రజా కష్టంలో భాగ్యం పంచుకుంటూ ప్రజల మనిషిగా ఎంతో శ్రమ పడుతూ ముందుకు వెళ్తున్నారని, వారి నాయకత్వం ప్రజలపై ఉన్న ప్రేమను, అలాగే పార్టీ సిద్ధాంతాలపై ఉన్న అవగాహనను వాటిని ప్రజల్లో తీసుక వెళ్లగలడన్న నమ్మకం ఎన్నో ప్రత్యేకతలు కలిగిన జనగాం తిరుపతిని పెద్దపల్లి న్యూ ఇండియా పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జనగామ తిరుపతిని మీ బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించాలని పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా పార్టీ నాయకులు కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ కల రాజు పటేల్, ఉపాధ్యక్షులు వేముల అశోక్, కేంద్ర నాయకుడు నీరటి శంకర్, రాష్ట్ర కార్యదర్శి చాణక్య పాల్గొన్నారు.






# ఎక్సైజ్ దాడులు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని తండాలకు ఆటోలో బెల్లం సరఫరా చేస్తున్న షేక్ మౌలానా, నాగమళ్ల అనిల్‌లను అరెస్ట్ చేసి ఆటోని స్వాధీనంచేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి సోమవారం తెలిపారు. నిందితులను విచారించగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన కిరాణం షాప్ వ్యాపారి మకే ్కన రాంబాబు ద్వారా 800 కేజీల 40 కాటన్ల బెల్లం నియోజకవర్గంలోని తండాలకు సరఫరా చేస్తున్నామని తెలపగా అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే మఠంపల్లిలోని సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎదురుగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న సకుల్ నుండి 20 మద్యం సీసాలు, 4 లీటర్లనాటుసారాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన ్న, నాగయ్య, ప్రవీణ్‌రెడ్డి, నాగమణి, రఫీ, నాగరాజు, ధనుంజయ్, నరేష్‌లు పాల్గొన్నారు.

# కెసిఆర్ చేతుల మీదుగా బిఫాం అందుకున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీ తరపున హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించబడిన ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం ప్రగతిభవన్‌లో బిఆర్ఎస్అధినేత, సిఎం కెసిఆర్ చేతుల మీదుగా పార్టీ బిఫాం అందుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ శానంపూడి సైదిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిచి తనకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో సమన్వయసమావేశాలు ఏర్పాటు చేసి గెలుపు ప్రణాళికలు



రూపొందించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి కార ్య క్రమాలను గడప గడపకు తీసుకు వెళ్లి ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేలా వ్యూహాలు రూపొందించుకో వాలని సూచించారు. గెలుపుకోసం అవకాశాన్ని బట్టి హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రచార సభకు వస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారు.

# గాయత్రిదేవి అలంకరణతో పూజలందుకున్న దుర్గాదేవి

మేళ్ళచెరువు అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారు గాయ త్రిదేవి అలంకరణతో పూజలందుకున్నారు. లలిత సహస్రనామ అర్చనలు, సామూహిక కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, హోమములు, అన్న ప్రసాదవితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ముద్ద పప్పు బతుకమ్మను భక్తి శ్రద్ధలతో పేర్చి అన్ని గ్రామాల్లో ఉత్సాహభరితంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. బతుకమ్మ తల్లికి ముద్దపప్పు, పాలు, బెల ్లంతో చేసిన వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. స్థానిక చెరువుల్లో శాస్త్రోక్తంగా నిమజ్జన కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచార్యులు, మో హన కృష్ణమాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురిని పట్టుకున్న పోలీసులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురిని పెద్దపల్లి పోలీసులు సోమవారం పట్టుకున్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రైలు మార్గం ద్వారా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, సిబ్బందితో కలిసి పెద్దపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా రెండు కిలోల డ్రై గంజాయి లభించింది. దీని విలువ సుమారు 50వేల రూపాయలుంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న పెద్దపల్లికి చెందిన ఎం.ఎ.ఇంతియాజ్ అలీ, ఎండి.గౌస్ ఖాన్, బండి సాయి చరణ్, ఆకుల మిత్ర చైతన్యలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. తదుపరి విచారణ కోసం వీరిని పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ మహేందర్, కానిస్టేబుల్ శరత్‌లను ఏసీపీ ఎడ్ల మహేష్, సిఐ అనిల్ అభినందించారు.

## గుణ సుందరి కథ సినిమాను ఆదరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రాంత యాసలో, తెలంగాణ భాషలో మన గోదావరిఖని బిడ్డ ఓం ప్రకాష్ మార్త దర్శకత్వంలో నిర్మించబడిన గుణ సుందరి కథ చిత్రంను మన రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రేక్షకులు ఆదరించాలని రామగుండం కార్పొరేటర్స్ ఫోరం అధ్యక్షులు కన్నూరి సతీష్ కుమార్ అన్నారు. స్థానిక శ్రీనివాస థియేటర్‌లో సోమవారం బిఆర్ఎస్ నాయకులతో, స్థానిక మిత్రులతో కలిసి గుణ సుందరి కథ సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఓం ప్రకాష్‌ను, ఇందులో నటించిన స్థానిక నటీనటులు కొలిపాక వీరాస్వామి, మంద రమేష్, ఉమ, స్వప్నలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్స్ ఫోరం నాయకులు నీల పద్మ గణేష్, కాల్వ శ్రీనివాస్, దాతు శ్రీనివాస్, స్థానిక సీనియర్ నాయకులు కోట రవి గౌడ్, చల్లా రవీందర్ రెడ్డి, మండలి సత్యనారాయణ తదితరులున్నారు.

## శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

మంథని - ప్రభాతవార్త



మంథని మండలం లక్కేపూర్ గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు కూర కోటేష్, మంథని మల్లేష్, రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన శంకేసి రాయమల్లు సోమవారం రాత్రి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే గా శ్రీధర్‌బాబు అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే విధంగా తాము కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి, ముత్తారం, కేశనపల్లి, ద రి యాపూర్, అడవి శ్రీరాంపూర్, ఓడేడు, లక్కారం, మైదబండ, ఖమ్మంపల్లి గ్రామాల మత్స్య కారులకు సోమవారం చేప పిల్లలను పంపిణీ చేశారు. మత్స్య శాఖ నుంచి మంజూరైన 5,33,130 చేప పిల్లలను మత్స్య శాఖ జిల్లా అధికారి భాస్కర్ ఆదేశాల మేరకు మత్స్య శాఖఫీల్డ్ ఆఫీసర్ రాజ్‌కుమార్ ముదిరాజ్ సొసైటీలకు అందజేశారు.

## సిసిఇ ప్యాట్రన్‌పై ఒక రోజు శిక్షణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




ఎస్ఎంఎస్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతి విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు సిసిఇ ప్యాట్రన్‌పై ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి రామగుండం ఎంఈఓ సంపత్ రావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మంచి మార్కులు సాధించడానికి ప్రతీ ఒక్క ఉపాధ్యాయునికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్స్ నంది శ్రీనివాస్, ఒమర్ అలీ, ముకుందం, దేవదాస్, నోయల్ జోసెఫ్, ఓద్ల కుమార్, కిరణ్ కుమార శిక్షణ ఇవ్వగా, ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్స్ యాదగిరి గౌడ్, సిద్దయ్య, కేశవ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఓదెలు యాదవ్, ఉమా మహేశ్వర్, రవి, రవీందర్ రావు తదితరులున్నారు.

## రిటైర్డు కార్మికులతో సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రిటైర్డు కార్మికులతో కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ 17వ డివిజన్ అధ్యక్షులు కిషన్ నాయక్, ఇన్‌ఛార్జి అనుము రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ సోమవారం సమావేశం నిర్వహించారు. ముందుగా డివిజన్‌లోని ఇంటింటికి తిరుగుతూ సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ముందుగా డివిజన్‌లోని దుర్గాదేవి మండపంలో మంథనిలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు, రామగుండంలో ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘన విజయం సాధించాలని పూజలు నిర్వహించారు. అనంతరం రిటైర్డు కార్మికులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి తిరుపతి, ఊదరి నరేష్, మహేష్, మెతుకు అవినాష్, అనిత, సమ్మయ్య, శంకర్, కిరణ్, సంతోష్ తదితరులున్నారు.

## మహిళకు పుస్తెల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ పంచాయతీ పరిధి సర్వారం గ్రామానికి చెందిన సజ్జనపు మమత అనే మహిళకు గ్రామస్తులు 48వేల రూపాయల విలువజేసే పుస్తెలను సోమవారం అందజేశారు. కాగా గత నెల 28న బేగంపేటకు చెందిన బొంతల రాజ్‌కుమార్ అనే దొంగ మమత మెడలోని పుస్తెల తాడు దొంగిలించి, పారిపోతున్న క్రమంలో చెరువులో పడి మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మమత మెడలో నుంచి దొంగిలించిన పుస్తెల తాడు కూడా లభ్యం కాలేదు. ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామస్తులు అందరూ కలిసి సేకరించిన డబ్బులు 48వేల రూపాయలతో పుస్తెలు చేయించి అందించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.




## రేణికుంటలో మహేంద్ర యువసేన ఏర్పాటు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రేణికుంటలో మహేంద్ర యువసేన గ్రామ కమిటీ మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిళ్ళకుదురు రాజు గ్రామ శాఖ అధ్యక్షులు సంఘం ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా గుర్రం ఇంద్ర కుమార్, ఉపాధ్యక్షులు శీలం రాకేష్‌రెడ్డి, దయ్యాల మల్లేష్, సెక్రెటరీ జనరల్‌గా మాచర్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గరనపల్లె వెంకటేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతలపూరి ఉమారెడ్డి, కార్యదర్శి నరసింగం రజినీకాంత్, కోశాధికారి ఆడెపు భరత్‌కుమార్, కార్యవర్గ సభ్యులు బొద్దు బాలమల్లు, ఎండి.ఫయీమ్, గోదాల పరుశురాం, కోరి కొప్పుల ఉదయ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోళ్ల రాఘవరెడ్డి, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మాట తప్పని ముఖ్యమంత్రి కేసీఆర్

రాజాపేట ప్రభాతవార్త:



మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో నిలిచారని, ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి కూడా ముఖ్యమంత్రి కానున్నారని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన వెంటనే ప్రజలందరూ ఎంతో సంతోషపడ్డారని, అన్ని వర్గాల మన్నలు పొందేలా మేనిఫెస్టో ఉందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేవలం ఎన్నికల మేనిఫెస్టో అమలు బీఆర్ఎస్ పార్టీ మాత్రమే చేస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, సట్టు తిరుమలేశ్, సందిలా భాస్కర్ గౌడ్, వల్లె సంతోష్ కుమార్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, గౌటె లక్ష్మణ్, ఆడెపు శ్రీశైలం, బెడిద వీరేశం, మోత్కుపల్లి ప్రవీణ్‌కుమార్, గుంటి మధుసూదన్‌రెడ్డి, బొంగోని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ దంపతుల ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో దేవి శ్రీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద సోమవారం ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానమునకు అనుబంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారి శివాలయం నందు శ్రీ దేవిశరన్నవరాత్రోత్సవములలో భాగంగా సోమవారం ఉదయం శ్రీ గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ గాయత్రి అష్టోత్రం, శ్రీ లలిత సహస్రనామ అష్టోత్తర, సప్తశతీ పారాయణములు, జపములు, కుంకుమార్చనలు నిర్వహించారు.

# ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరించాలి

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాలరూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోపాటు తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ రెండు పర్యాయాలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జేఎస్ కే ఫంక్షన్ హాలులో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, పుట్టిన బిడ్డనుంచి ముసలోళ్ల వరకు ప్రతీ నిరుపేద కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు దరిచేరుతున్నాయన్నారు.ఎన్నికల సమయం కాబట్టి చుట్టపు చూపుగా వస్తుంటారని, వారి మాటలు విని మోసపోతే చాలా కష్టాలు పడాల్సి వస్తుందని, గ్రామాన్ని మరింత తీర్చిదిద్దుతానని, ఇందుకు మీరంతా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, సర్పంచ్ రత్నం పుష్పమ్మనర్సింహ, జిల్లా నాయకులు రాచకొండ కిష్టయ్య, కొలను



వెంకటేష్ గౌడ్, సుంకరి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి,మారగోని శివశంకర్, దేవాలయ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, భీమిడి చిన్నవెంకట్ రెడ్డి,చెరుకుపల్లి శశిరేఖ మహేష్,తుమ్మల నాగరాజు రెడ్డి, కవితఈశ్వరయ్య,కొయగూర నర్సింహ, బొడిగె బాలరాజు, మాలిగె వాణి లింగస్వామి, బాతరాజు రవీందర్, బుస్సు లింగస్వామి, గోపగోని నర్సింహ, మహ్మద్ గాలిబ్, నమ్ముల అనిల్, బొడిగె సాయి, ప్రభాకర్, బడే రవి, మారయ్య పాల్గొన్నారు.

# సాఫీగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

## మిషన్ భగీరథ నీటి సరఫరాపై ప్రశ్నించిన ఎంపిటిసి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి సర్వసభ్య సమావేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన సాఫీగా జరిగింది.మొదట అన్ని శాఖలపై అధికారులతో సమీక్ష నిర్వహించి మండలంలో కొనసాగుతున్న పనుల అభివృద్ధిపై సమాచారాన్ని తెలుసుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు.నీటి సమీక్ష ప్రారంభంకాగానే నార్కట్‌పల్లి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి మిషన్ భగీరథ మంచినీరు మండల ప్రజలకు ఎప్పుడు అందిస్తారని ప్రశ్నించారు.దీనిని పై ఎంపిపి త్వరితగతిన నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంపిపి మాట్లాడుతూ మారుతున్న వాతావరణం దృష్ట్యా గ్రామాలలో ప్రబలుతున్న జ్వరాలు, మరియు ఇతర వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని , పారిశుధ్యం మరియు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని




ఆరోగ్య శాఖ పారిశుధ్య శాఖకు సూచించారు.అదే విధంగా అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్,తహశిల్దార్ పద్మ, ఎంపిడిఓ యాదగిరి, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా దండు లింగస్వామి

మునుగోడు అక్టోబర్ 16 ప్రభాతవార్త



మండలపరిధిలోని కొరటికల్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా దండు లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకుకృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో అందరితో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి పొలగోని సత్యం, కిష్టాపురం ఎంపిటిసి బీమనపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సైదులు, మందుల అంజయ్య, బొల్లం శ్రీను, అయితరాజు పెద్దులు, బొల్లం యాదగిరి, అయితగోని నగేష్, అద్దంకి యాదయ్య, దండు నరసింహ, నాగేందర్, బొల్లం వెంకన్న, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మూడవత్ మంగ్యానాయక్ నియామకం

కొండమల్లేపల్లి 16 ప్రభాతవార్త

దేవరకొండ నియోజకవర్గంలోని కొండ మల్లేపల్లి మండలానికి యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా చిన్న అడిశర్ల పల్లి గ్రామ ఉప సర్పంచ్ మూడవత్ మంగ్యా నాయక్‌ని నియమిస్తూ నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి మరియు వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లుతో కలిసి నియామకపత్రాన్ని మూడవత్ మంగ్యానాయక్‌కి అందజేశారు. అనంతరం మాజీ సిఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డిని కలిసి ఆశీస్సులు



తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మంగ్యా నాయక్ మాట్లాడుతూ మండలంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో బాధ్యతలు కట్టబెట్టిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి నరభి ద్వివేది, రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి సయ్యద్ ఖలీల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు నల్లగొండ జిల్లా అధ్యక్షులు రాజారమేష్ యాదవ్, దేవర కొండ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, సిరాజ్‌ఖాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, రాష్ట్రయువజన కాంగ్రెస్ కార్యదర్శులు ధనలక్ష్మి, రామ్‌సింగ్, లక్ష్మి తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# పిఏసిఎస్‌ను ప్రైవేట్‌పరం చేసే కుట్రను ఖండించాలి

## ...రైతు సంఘం

## ... డిప్యూటీ తహసీల్దార్‌కు మెమొరాండం

చండూరు,16అక్టోబర్,ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామ లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటి తహసీల్దార్ వరప్రసాద్‌కు వివిధ డిమాండ్లతో కూడిన మెమొరాండం అందజేశారు.అనంతరం రామ లింగయ్య మాట్లాడుతూ బ్యాంకింగ్ సవరణ చట్టం ప్రకారం 2020లోని సెక్షన్ 12(1)ను రద్దు చేయాలని, బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 2023లోని సెక్షన్ 26తోపాటు63ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కలిసి జిల్లా సహకార బ్యాంకును ఏర్పాటు చేసుకున్నాయని,జిల్లా సహకార బ్యాంకు రాష్ట్ర సహకార బ్యాంకును అంతేకాకుండా ఎరువుల సంస్థలను,మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.రైతుల సభ్యత్వం కలి గిన ప్రాథమిక సహకార సంఘాలను ప్రైవేట్ పరం చేసే హక్కు ప్రభుత్వా లకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు,బండమీది వెంకన్న,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,బరిగెల వెంకటేష్ ,దోటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవితకు భరోస

## కృష్ణానాయక్

గరిడేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భరోస కలిగించేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపొందించారని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణా నాయక్ అన్నారు. మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని వర్గాల సంక్షేమాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చేవిధంగా మేనిఫెస్టో ఉందన్నారు ముచ్చటగా మూడవసారి గులాబీ జెండాకు విజయం చేకూర్చే మే నిఫెస్టో అని తెలిపారు. తొమ్మిదన్నర సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను అమలుచేసి, ఇవ్వని హామీలను కూడా ఆచరణలోకి తెచ్చిన సిఎం కెసిఆర్ ఈవిడుత మే నిఫెస్టో హామీలన్నీ వందశాతం అమలుచేస్తారని ప్రజలు విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. మొదట బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, రేగులగడ్డతండ సర్పంచు వెంకటేశ్వర్లు(విటి), అప్పన్నపేట ఎంపిటిసి ఇసాక్, మన్నూరలీ, పెండెం రమేష్, జయరాంనాయక్, సుందరయ్య,ముచ్చపోతుల కృష్ణ, బెక్కం విజయ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమే




మాధవరెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన పొన్నాల లక్ష్మయ్య, భోనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, భువనగిరి పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి రైతుల మధ్య భూముల గొడవలు సృష్టిస్తారని, పట్వారి వ్యవస్థ తీసుకువచ్చి దళారులు పుట్టుకొస్తారని అన్నారు. కరెంటు మాయమవుతుందని, అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావద్దని కోరారు. ధరణి తీసుకురావడంతో ఈరోజు రైతులు ఎవరి భూములు వారు బోటిన వేలు ముద్రతో ధరణిలో నిక్షిప్తం చేసుకొని హాయిగా నిద్రపోతున్నారని అన్నారు. ఎంతో ఉపయోగకరంగా ఉన్న ధరణి వ్యవస్థ కావాల్నా ధరణి రద్దు చేసే కాంగ్రెస్ ప్రభుత్వం కావాల్నా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. కరువులో ఉన్న రైతన్న ఈరోజు అద్భుతమైన పంటలు పండిస్తున్నారని, తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ జిల్లాకు యాదాద్రి భువనగిరి అని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పేరు పెట్టుకున్నామని జిల్లాగా ఏర్పాటై అద్భుతంగా







అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఈ ప్రాంతాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు. 50 వేల మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకం తనకు ఉందని, తన వద్ద ఉన్న రిపోర్టు కూడా అదే విధంగా ఉందని, ప్రజల ఆశ ద్వారాల మధ్య కేసీఆర్ పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మిస్తున్న బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా త్వరలోనే నీళ్ళు అందిస్తామని, మూడోసారి ముఖ్యమంత్రి కాగానే తాను ప్రారంభించి లక్ష ఎకరాలకు నీరు అందిస్తానని ప్రజల అర్షధ్వనాల మధ్య ముఖ్యమంత్రి ప్రకటించారు. ధరణి ద్వారా రైతుల కష్టాలు పోయాయని, అన్నదాతలు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని అన్నారు. హైదరాబాదు నగరానికి దగ్గరలో ఉన్న భువనగిరి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నామని ఐటీ మంత్రి కేటీఆర్‌కు భోనగిరి ఐటీ హబ్బుగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఐటీ పార్కులను, ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసి వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన మేనిఫెస్టో అద్భుతమైన మేనిఫెస్టోని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 93 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు భీమా వర్తింపజేసి సన్న బియ్యాన్ని అందించనున్నమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ఏర్పాటు చేసి అద్భుతమైన మేనిఫెస్టోను ప్రకటించమని ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ సభలో మంత్రి, సూర్యాపేట అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా






# ఆశీర్వదించి గెలిపించండి

## ఎన్నికల ప్రచార సభలో ఎంపి ఉత్తమ్



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించండి మరోమారు ఎనలేని సేవలందిస్తానని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కెప్ట న్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. సోమవారం నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని రామాపురంలో మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులుతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ప్రస్తుత ఎంపిగా సేవలందిస్తున్నానని, మచ ్చలేని రాజకీయ జీవితం గడుపుతున్నానని మరోసారి హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బిఆర్ఎస్ పాలన మొదటి నుండి దగా మోసంతో కూడిన రాజకీయం చేశారని విమర్శించారు. ప్రజలు చెల్లించిన పన్నుల నుండి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని స్వతహాగా కెసిఆర్ జేబు నుండి ఇవ్వడం లేదన్నారు. మూడు ఎకరాల భూపంపిణీ చేస్తానని ఎంత మందికి ఇచ్చారని చెప్పాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూంల ఊసేలేదన్నారు. అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను అధికారంలోకి వచే ్చది కాంగ్రెస్ ప్రభుత ్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, పట్టణ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, బెట్టెతండా సర్పంచ్ మోతీలాల్‌నాయక్, నాయకులు కొణిజేటి జ్యోతిబాబు, యలంచెరువు రవీందర్‌రెడ్డి, మోడె మంగయ్య, తాళ్ల సురేష్‌రెడ్డి, రమా వత్ పాండునాయక్, ఇనపాల పిచ్చిరెడ్డి, కొణతం వెంకటరెడ్డి, సిద్దపంగ రామకృష్ణ తదితరులు పాల్గొనా ్నరు.

# జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు పటిష్టమైన తనిఖీలు చేపట్టాలి : కలెక్టర్



**చౌటుప్పల్, అక్టోబర్ 16 పభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ జిల్లా సరిహద్దు ప్రాంతమైన చౌటుప్పల్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టుల్లో పటిష్టమైన తనిఖీలు చేపట్టాలని నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. మండంలోని పంతంగి టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన సోమవారం తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలించి తనిఖీల తీరును సమీక్షించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సరైన దృవ పత్రాలను పరిశీలించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఎలాంటి ఆదారాలు లేకుండా డబ్బు, వస్తువులను రవాణా చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ జగన్నాథరావు, ఆర్ఐ బాణాల రాంరెడ్డి తదితరులున్నారు.